జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

### తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు
**హైకోర్టులో ముగిసిన వాదనలు**
**16న తీర్పు వెలవరించనున్న హైకోర్టు**

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

మిగతా 2లో..

### దేశంలో భారీగా పెరిగిన చక్కెర ధరలు
**ఇథనాల్ ఉత్పత్తితో ధరలకు సంబంధం లేదన్న కేంద్రం**
**ప్రి డయాబిటిస్ కారణం ధల ప్రభావం ఉండదన్న మంత్రి**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): దేశంలో ఇటీవల చక్కెర ధరలు పెరగడంపై కేంద్రం స్పందించింది. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే వీటి ధరలు పెరిగాయనడం సరికాదని పేర్కొంది. స్థానికంగా దిగుబడి తగ్గడం, పండగల వేళ డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణాలని స్పష్టం చేసింది. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టామని..

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 22 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 168 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



లండన్‌లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించిన

# సిఎం రేవంత్ రెడ్డి

లండన్‌లో ఆగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అమెరికా పర్యటనకు కేంద్ర అనుమతి నిరాకరణ

తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సిఎం రేవంత్‌రెడ్డి

బ్రిటన్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో ఒకటైన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో శుక్రవారం సీఎం ప్రతినిధి బృందంతో కలిసి పర్యటించారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ పరిధిలోని బ్లావాట్‌నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. ఆక్స్‌ఫర్డ్ అనుబంధ విద్యాసంస్థల్లోని నూతన సంస్థల్లో ఇది ఒకటి. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాయా ట్యూడర్, ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని క్యాంపస్‌లో కలిశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి భారతదేశంతోనూ ప్రత్యేక అనుబంధం ఉందని.. మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ ఆక్స్‌ఫర్డ్‌లో విద్యాభ్యాసం చేశారని

మిగతా 2లో..

### రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం
**అందుకే సీఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ**
**విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ**

న్యూఢిలీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల

మిగతా 2లో..



# ఫలించిన రాహుల్ పోరాటం

పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు

పెల్లెట్ షెల్స్ పై రాహుల్ గాంధీ మెరుపు ధర్నా

రాహుల్‌కు కాంగ్రెస్ నేతల మద్దతు, తీవ్ర ఆగ్రహం

ఎఫ్ఐఆర్ నమోదుతో ధర్నా ముగించిన రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ విపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం ఫలించింది. రాహల్ పోరాటానికి కేంద్రం మెడలు వంచింది. రాహుల్ ధర్నాకి తలొగ్గిన ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్ దగ్గర సీజేపీ చలో పార్లమెంట్ నిరసనల్లో పెల్లెట్ గన్ కాల్పులపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నీట్ యూజీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జులై 20న విద్యార్థులు చలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేశారు. నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ప్రయోగించారు. సాహిల్ లోచబ్ అనే నిరసనకారుడు పె÷-లలెట్ గన్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీంతో సాహిల్ లోచబ్ శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆశ్రయించాడు.

మిగతా 2లో..

### మరోమారు జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత
**కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసన**
**రంగంలోకి పోలీసులు, కేంద్ర బలగాలు!**
**పారమిలిటరీ దళాల భారీ మోహరింపు**

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రస్తుత కుల ఆధారిత రిజర్వేషన్ల విధానానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు జంతర్ మంతర్ వద్దకు చేరుకొని నిరసనలు తెలిపారు. రిజర్వేషన్ వ్యవస్థను సమీక్షించాలని, రిజర్వేషన్లలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆందోళన కార్యక్రమానికి ఎలాంటి ముందస్తు అనుమతులు

మిగతా 2లో..

# చర్యలు తీసుకునేనా?
## కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు

### కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత
### ముఖ్యమంత్రి సహా నేతలంతా చర్యలకు పట్టు



**మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుష్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.**

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకోవాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు.మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్

మిగతా 12లో..

### క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్ప
### కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు: కొండా సురేఖ

హైదరాబాద్, ఆగస్ట్21(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. 'నేను

మిగతా 12లో..

# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు?
### సంబంధం లేకుంటే ఖండించాలా కదా
### మంత్రి సురేఖపై ఎమ్మెల్యే ఆగ్రహం



హైదరాబాద్, ఆగస్ట్20(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే.

మిగతా 12లో..

### ఇమ్రాన్ ఆరోగ్యం జైలులో క్షీణిస్తోంది
**తక్షణమే సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించండి**
**పాకిస్తాన్ మాజీ ప్రధాని ఆరోగ్యంపై సుప్రీం ఆందోళన!**
**ఆసుపత్రికి ఇమ్రాన్ ను తరలించాలని ఆదేశం**
**ఇస్లామాబాద్‌లోని ఆసుపత్రికి భాద్రత మధ్య తరలింపు**



ఇస్లామాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి , పాకిస్తాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించారు. పాకిస్తాన్ అత్యున్నత

మిగతా 2లో..




# హైకోర్టులోనే పరిష్కరించుకోండి

రాయదుర్గం భూముల వేలానికి తొలగిన అడ్డంకి

కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకణ

హైకోర్టులోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన


న్యూఢిలీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం ప్రక్రియలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. టీజీఐఐసీ నిర్వహిస్తున్న భూముల వేలంపై జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. వేలం ప్రక్రియను సవాలు చేస్తూ జువ్వాడి ప్రణయ్ సింహారావు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏదైనా అభ్యంతరం ఉంటే హైకోర్టులోనే

మిగతా 12లో..

### ఎకరా రూ.264 కోట్లు!..
**రాయదుర్గం భూములకు రికార్డు ధర**
**వేలంలో ఎకరాకు 264 కోట్లకు అమ్మకం**

హైదరాబాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): నగరంలోని రాయదుర్గంలో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ. 264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ

మిగతా 12లో..



### గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
### అధికారులకు సంజయ్ జాజు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్ఎస్ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

## గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన



ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర?సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ÷లంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (ఇలూనీబ)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ ? ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్టించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ శశాంక, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

మొదటిపేజీ తరువాయి..

మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

### లండన్‌లో ఆక్స్‌ఫర్ యూనివర్సిటీని సందర్శించిన

# సిఎం రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో పాటు ఇతర అధికారులు, ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన పది రోజుల 'తెలంగాణ రైజింగ్' విదేశీ పర్యటన అనూహ్య మలుపు తిరిగింది. బ్రిటన్ పర్యటన సజావుగా సాగినా.. అమెరికా పర్యటనకు కేంద్రం పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరించడంతో సీఎం టూర్ మధ్యలోనే ముగించాల్సి వచ్చింది. శుక్రవారం లండన్‌లో ఉన్న తెలంగాణ ప్రతినిధి బృందానికి కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ఈ సమాచారం అందింది. అమెరికా పర్యటనకు "క్లియరెన్స్ ఫ్రమ్ పొలిటికల్ యాంగిల్ ఈజ్ డినైడ్" అంటూ స్పష్టంగా చెప్పింది. అమెరికా పర్యటనలో భాగంగా బోస్టన్, న్యూయార్క్ వెళ్లాల్సి ఉంది. హార్వర్డ్, ఎంఐటీ, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి ప్రముఖ విద్యాసంస్థలతో సమావేశాలు, ఒప్పందాలు కుదుర్చుకోవాల్సి ఉంది. చివర్లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ కార్యక్రమంలోనూ రేవంత్‌రెడ్డి పాల్గొనాల్సి ఉంది. అయితే ఇప్పుడు ఈ కార్యక్రమాలకు సీఎం దూరమయ్యారు. రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనను తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలకు సంబంధించిన కార్యక్రమంగానే ప్రచారం చేసింది. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో తెలంగాణను అనుసంధానం చేయడం, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అవకాశాలు కల్పించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని సీఎంవో చెబుతోంది. జాతీయ విద్యా విధానం స్ఫూర్తితోనే అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎడ్యుకేషన్, స్కిల్లింగ్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగానే ఈ పర్యటనను రూపొందించింది. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు వంటి అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని ఆయన వ్యాఖ్యానించారు. అయినా కేంద్రం నిర్ణయాన్ని అక్కడికక్కడే సవాల్ చేయకుండా భారత్‌కు తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లే ముందు కేంద్రం నుంచి రాజకీయ క్లియరెన్స్ తీసుకోవడం కొత్తేమీ కాదు. విదేశాల్లో భారత ఉన్నతస్థాయి నేతలకు దక్కాల్సిన అధికారిక మర్యాదలకు అది కీలకం. అదే సమయంలో ఆ అధికారిక హోదాలో వారి ప్రతీ కార్యక్రమం, స్టేట్మెంట్ కూడా భారత విదేశాంగ శాఖకు అంతే ప్రాధానం. రేవంత్‌రెడ్డి పర్యటనలో బ్రిటన్ వెళ్లేందుకు అనుమతి ఇచ్చి.. అమెరికా పర్యటనకు మాత్రమే క్లియరెన్స్ నిరాకరించడం కాంగ్రెస్‌కు ప్రధాన అస్త్రంగా మారింది. అమెరికా పర్యటనను ముందుగానే అడ్డుకుని ఉంటే ఈ స్థాయిలో ఇబ్బంది ఉండేది కాదని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. అంతర్జాతీయ వేదికపై ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధించిన పర్యటనను చివరి నిమిషంలో అడ్డుకోవడం వెనుక ప్రొటోకాల్ కంటే రాజకీయ ఉద్దేశమే ఎక్కువగా ఉందన్న వాదనను తెరపైకి తెస్తున్నాయి. 2015 నాటి ఓటుకు నోటు కేసులో రేవంత్ పై విచారణ కొనసాగుతోంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక ఏసీబీ కోర్టు ఈ నెల 6న రేవంత్‌రెడ్డి పాస్‌పోర్టును విదేశీ పర్యటన కోసం విడుదల చేసింది. అయితే విదేశీ పర్యటనకు వెళ్లే ముందు కేంద్రం నుంచి రాజకీయ క్లియరెన్స్ పొందాలని, సెప్టెంబర్ 18లోపు పాస్‌పోర్టును తిరిగి కోర్టుకు సమర్పించాలని షరతు విధించింది. రేవంత్‌రెడ్డి పర్యటనకు క్లియరెన్స్ నిరాకరణ ఇప్పుడు ప్రత్యేకంగా కనిపిస్తున్నా.. ఇలాంటి ఘటనలు గతంలోనూ చోటుచేసుకున్నాయి. 2019లో ప్రపంచ మేయర్ల సదస్సు కోసం డెన్మార్క్ పర్యటనకు వెళ్లాలనుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్,2022 లో ప్రపంచ శాంతి సదస్సు, రోమ్ వెళ్లాలనుకున్న మమతా బెనర్జీ లకు కూడా ఆ సమావేశాలు ముఖ్యమంత్రి స్థాయికి చాలా చిన్నవి అన్న కారణంతో భారత విదేశాంగ శాఖ పొలిటికల్ క్లియరెన్స్ నిరాకరించింది. కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే 2025లో యూరప్ పర్యటనలో ఉండగానే అమెరికా వెళ్లేందుకు కేంద్రం నుంచి క్లియరెన్స్ రాలేదు. పారిస్ నుంచి తిరిగి రావాల్సి వచ్చింది. తమిళనాడు మాజీ ఐటీ మంత్రి పలనివేల్ త్యాగరాజన్ విషయంలోనూ ఇలాంటి పరిణామమే చోటుచేసుకుంది. 2023లో ఎంఐటీ, హార్వర్డ్, కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో ప్రసంగించేందుకు ఆహ్వానం వచ్చినా.. బయలుదేరడానికి సుమారు 12 గంటల ముందు కేంద్రం నుంచి క్లియరెన్స్ నిరాకరణ వచ్చింది. విదేశీ పర్యటనలకు రాష్ట్ర అవసరాలు ఏలావున్నా.. కేంద్రం మాత్రం ప్రొటోకాల్, జాతీయ ప్రయోజనాలు, దౌత్యపరమైన సమన్వయం వంటి కారణాలతో నిర్ణయాలు తీసుకుంటుంది. దౌత్యపర సమాచార గోప్యత కారణంగా అవి వెల్లడి కావు. అందుకే రాజకీయ అనుమానాలకు అవకాశం ఏర్పడుతోంది.

# ఫలించిన రాహుల్ పోరాటం



మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ స్వయంగా సాహిల్, అతని కుటుంబ సభ్యులను తీసుకుని స్టేషన్?కు వెళ్లి బాధితుడి ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరాడు. కానీ పోలీసులు కేసు రిజిస్టర్ చేసేందుకు ఒప్పుకోలేదు. దీంతో రాహుల్ గాంధీ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగాడు. బాధితుడి శరీరంలో 200కు పైగా పె÷-లలెట్ షెల్స్ ఉన్నాయని.. ఒక కంటి చూపు కోల్పోయినప్పటికీ కేసు నమోదు చేయరా అని పోలీసులు, కేంద్ర ప్రభుత్వం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ధర్నాకు సంఘీభావంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్టేషన్ దగ్గరకు చేరుకున్నారు. బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని రాహుల్ తెగేసి చెప్పాడు. కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసనలు, రాహుల్ గాంధీ పట్టుబట్టడంతో ఎట్టకేలకు దిగొచ్చిన ఢిల్లీ పోలీసులు బాధితుడు సాహిల్ లోచబ్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, జులై 20న జరిగిన ఘటనలో పోలీసుల చర్యల వల్ల సాహిల్ శరీరంలోకి పెల్లెట్ షెల్స్ దూసుకెళ్లాయని ఆరోపించారు. అతని కంటిలో షెల్స్ దూసుకుపోయి చూపు కోల్పోయాడని ఎయిమ్స్ వైద్యుల నివేదికలు చెబుతున్నాయని, గుండె సమీపంలో కూడా షెల్స్ ఉన్నాయని వివరించారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత రాహులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది న్యాయం వైపు వేసిన తొలి అడుగుగా అభివర్ణించారు. బాధితుడు గత నెల రోజులుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ, ఉన్నతాధికారుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, బాధితులకు న్యాయం జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

కాగా దిల్లీలోని పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత విద్యార్థి సాహిల్ లోచబ్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసే వరకు అక్కడి నుంచి కదిలేది లేదంటూ పోలీస్ స్టేషన్ వద్దే బైఠాయించారు. రాహుల్ గాంధీ నిరసనకు దిగడంతో అప్రమత్తమైన పోలీసులు పార్లమెంట్ పోలీస్ స్టేషన్ వెలుపల భారీగా బలగాలను మోహరించారు. పరిస్థితి అదుపు తప్పకుండా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని కూడా రంగంలోకి దించారు. గత నెల జులై 20న జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టిన సమయంలో పోలీసులు పెల్లెట్ గన్స్‌తో కాల్పులు జరిపారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఘటనలో సాహిల్‌కు పెల్లెట్లు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయని, ఒక కంటి చూపు ప్రమాదంలో పడిందని రాహుల్ పేర్కొన్నారు. గాయపడిన సాహిల్‌కు దిల్లీలోని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌లో శస్త్రచికిత్స జరిగినట్లు తెలిపారు. దాంతో సాహిల్ లోచబ్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకుని రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై దిల్లీ స్థానిక డీసీపీతో కూడా ఆయన చర్చలు జరిపారు. అయినప్పటికీ కేసు నమోదు కాకపోవడంతో పోలీస్ స్టేషన్ వద్దే నిరసనకు దిగారు. అలాగే ఇప్పుడు, సాహిల్ న్యాయం కోసం ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలనుకుంటే, దానికి కూడా అనుమతించడం లేదని రాహుల్ అన్నారు. ఈ విధంగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. "అమిత్ షా, మీరు న్యాయానికి ఎందుకంత భయపడుతున్నారు? ఈ భయం మీరు మీ నేరాన్ని అంగీకరిస్తున్నారని చూపిస్తోంది" అని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. సాహిల్‌కు, అతడి లాంటి ప్రతి విద్యార్థి బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తానని ఆయన ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన విషయం తెలియడంతో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు సీనియర్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రాహుల్‌కు మద్దతు తెలిపారు. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుపై స్పష్టత వచ్చే వరకు తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ, ఎఫ్ఐఆర్ నమోదు అయ్యే వరకు రాహుల్ గాంధీ నిరసనలోనే కూర్చున్నారని, ఆయనకు మద్దతుగా తాము అక్కడికి వచ్చినట్లు చెప్పారు. ఈ పోరాటంలో రాహుల్ విజయం సాధిస్తారన్న నమ్మకం ఆయనకు ఉందన్నారు.

## ఇమ్రాన్ ఆరోగ్యం జైలులో క్షీణిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులను అనుసరిస్తూ గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ తరలింపు ప్రక్రియ పూర్తి చేశారు. 73 ఏళ్ల ఈ మాజీ క్రికెటర్, మాజీ ప్రధాని ఆరోగ్యం జైలులో క్షీణిస్తోందన్న ఆందోళనతో సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, ఇమ్రాన్ ఖాన్‌ను తక్షణమే సమగ్ర వైద్య పరీక్షలు



నిర్వహించడానికి ఒక ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బృందంలో పలువురు ప్రత్యేక నిపుణులతోపాటు ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఫైసల్ సుల్తాన్ కూడా సభ్యుడిగా ఉంటారు. గత కొద్ది నెలలుగా ఇమ్రాన్ ఖాన్ కుటుంబ సభ్యులు, పీటీఐ నాయకులు ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని, సరైన వైద్య సదుపాయాలు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. పాకిస్తాన్ సుప్రీంకోర్టుకు చెందిన త్రిసభ్య న్యాయమూర్తుల ధర్మాసనం ఈ వారంలో ఇమ్రాన్ ఖాన్‌కు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించాలని ఆయనను 48 గంటలలోపు షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు విధించిన గడువు ముగియడానికి కొద్ది గంటల ముందే ప్రభుత్వం ఈ ఆదేశాలను అమలు చేసింది. పీటీఐ ప్రతినిధి జుల్ఫీ బుఖారీ ఈ విషయాన్ని ధృవీకరించారు. తరలింపు ప్రక్రియ అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 1.05గంటల సమయంలో ప్రారంభమైంది. అడియాలా జైలు నుంచి ఇస్లామాబాద్ పోలీసుల భారీ కాన్వాయ్‌తో ఇమ్రాన్ ఖాన్‌ను షిఫా ఇంటర్నేషనల్ ఆసుపత్రికి తరలించారు. ఈ తరలింపునకు ముందే ఇస్లామాబాద్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సయ్యద్ అలీ నాసిర్ రిజ్వీ ఆసుపత్రి వద్ద రక్షణ ఏర్పాట్లను స్వయంగా సమీక్షించారు. భద్రతా కారణాల రీత్యా ఆసుపత్రిలోని ఒక నిర్దిష్ట విభాగాన్ని తాత్కాలికంగా సబ్‌జైలుగా ప్రకటించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీని ద్వారా ఇమ్రాన్ ఖాన్ భద్రతను పర్యవేక్షించడం, ఆయనపై నిఘా ఉంచడం సులభమవుతుందని భావిస్తున్నారు. ఆసుపత్రికి తరలించే తరుణంలో ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్, ఆయన బంధువులు కాసిమ్ ఖాన్ అడియాలా జైలుకు వచ్చినప్పటికీ భద్రతా కారణాలు చూపించి వారిని లోపలికి అనుమతించలేదు. ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై గత జనవరి నెల నుంచి వివాదం నడుస్తోంది. ఆయన కుడి కన్ను చూపు దాదాపు 85 శాతం వరకు మందగించిందని జైలు వాతావరణం వల్ల ఆయన కంటి చూపు మరింత దెబ్బతింటోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను పాకిస్తాన్ ప్రభుత్వం ఖండించింది. ఆ తర్వాత ఆయన చుపు 70 శాతం వరకు మెరుగైందని ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని జైలు అధికారులు వివరణ ఇచ్చారు. కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్న ఆందోళనల ఎక్కువ అవుతున్న టైంలో ప్రైవేట్ వైద్య నిపుణులతో సమగ్ర పరీక్షలు నిర్వహించడం అవసరం అని సుప్రీంకోర్టు భావించింది. ప్రభుత్వం మాత్రం సాధారణ నిబంధల ప్రకారం ఖైదీలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని అవసరమైతేనే ఇతర ప్రాంతాలకు తరలిస్తామని వాదించింది.. కానీ అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు మార్గం సుగమమైంది.

## మరోమారు జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

లేవని పోలీసులు స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల్ని పర్యవేక్షించేందుకు దిల్లీ పోలీసులు, కేంద్ర పారామిలిటరీ బలగాలు భారీగా నిరసన ప్రాంతానికి చేరుకున్నాయి.



## నేనెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21(ప్రజ ాజ్యోతి): కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు.

## దేశంలో భారీగా పెరిగిన చక్కెర ధరలు


మొదటిపేజీ తరువాయి..

నిల్వలపై పరిమితులు విధించడంతోపాటు దిగుమతులపైనా సుంకాలు తగ్గించామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో జులై 20న కిలో చక్కెర ధర రూ.48.18గా ఉండగా.. ఆగస్టు 20నాటికి అది రూ.55.70కు పెరిగింది. దీంతో ఇథనాల్ తయారీకి కోసం చక్కెర మళ్లించడం వల్లే ఈ ధరలు పెరిగాయని విపక్షాలు విమర్శలు గుప్పించాయి. పెట్రోల్‌లో కలిపే ఇథనాల్ తయారీ కోసం మళ్లించే చక్కెర వాటా 2022-23లో 12శాతం ఉండగా.. 2025-26లో 9శాతానికి తగ్గిందని కేంద్రం తెలిపింది. అంచనాల కంటే తక్కువ దిగుబడి రావడం, పండగల వేళ డిమాండ్, పంట నష్టం, అంతర్జాతీయ సరఫరాల్లో అంతరాయం, ఊహాగానాలతో కొంతమంది నిల్వలు పెంచడం, తదితర కారణాల వల్ల ధరలు పెరిగాయని స్పష్టం చేసింది. దేశంలో దాదాపు మూడోవంతు ఇథనాల్.. మొక్కజొన్న వంటి ధాన్యాల నుంచే ఉత్పత్తి అవుతోందని తెలిపింది. దేశవ్యాప్తంగా గత వారం రోజులుగా చక్కెర ధరలు పెరుగుతున్న క్రమంలో.. ఈ పరిణామంపై బీహార్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రావణ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈరోజుల్లో ప్రతీ ఒక్కరికీ డయాబెటిస్ ఉందని.. అందువల్ల పంచదార ధర పెరిగినా పెద్ద ప్రభావం ఏం ఉండకపోవచ్చని ఈ బీహార్ మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రీ-డయాబెటిక్, డయాబెటిక్ కేసులు పెరుగుతున్న కారణంగా ప్రజలు ఎలాగూ చక్కెర వినియోగం విషయంలో జాగ్రత్త పడుతున్నారని.. ఈ క్రమంలో చక్కెర ధర పెరిగినా దేశ ప్రజలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చనేది ఈ మంత్రి వ్యాఖ్యల సారాంశం. మధుమేహ రోగుల కేసులు పెరుగుతున్నందున, ప్రజలు స్వీట్లు తినడం లేదని, స్వీట్లు తక్కువగా తింటున్నారని మంత్రి చెప్పారు. విలేకరుల ముందు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇదెక్కడి లాజిక్ అని.. మంత్రి ప్రకటనపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన ఆర్జేడీ మాత్రం కుమార్‌పై తీవ్రమైన వ్యంగ్యంతో విరుచుకుపడింది. కప్పు టీతో తమ దినచర్యను ప్రారంభించే లేదా బ్రెడ్ లేదా బిస్కెట్‌ను టీలో ముంచుకుని తాగే సామాన్య ప్రజలు, పెరుగుతున్న చక్కెర ధరల వల్ల తీవ్ర ప్రభావానికి గురయ్యారని ఆర్జేడీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ తెలిపారు. శ్రావణ్ కుమార్ ఒక మంత్రి అయినందు వల్ల.. ఆయన పెరుగుతున్న చక్కెర ధరను భరించగలరని.. అందుకే చక్కెర ధరలపై సామాన్య ప్రజల ఆందోళనలు ఆయనకు హాస్యాస్పదంగానే అనిపించవచ్చని అహ్మద్ అన్నారు.

## తెలంగాణ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు

మొదటిపేజీ తరువాయి..

వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ంఃఔ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.



**పట్టా పాస్ బుక్కు పోయినది**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా :-
మా తండ్రి గారైన కీ. శే. బుచ్చికొండ మల్లారెడ్డి,
s/o: సమ్మిరెడ్డి, గ్రా. ఆత్మకూరు, మం. ఆత్మకూరు,
జిల్లా: హనుమకొండ పేరుతో గల ఆత్మకూరు శివారులోని వ్యవసాయ భూమికి సంబందించిన పట్టా పాస్ బుక్కు పోయినది. ఆత్మకూరు కొత్త బస్టాండ్ సమీపంలో పోయినది.
అట్టి పాస్ బుక్కు నంబరు: T22010080877,
ఖాతా నంబరు: 1275
దొరికిన వారు ఈ క్రింది నంబరులో తెలియ పరిచి ఇవ్వగలరు.

పోతు లక్ష్మి
W/o: లక్ష్మా, రెడ్డి
గ్రా. మం. ఆత్మకూరు
జిల్లా: హనుమకొండ
9440847151

# పెండింగ్ భూసేకరణను వేగ వంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, ఆగ ష్టు) 21, (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావు గా, నిర్దేశిత గడువులోగా కొ నసాగేందుకు ప్రాజెక్టుల పరి ధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ, పునరావాస పను లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారు దల ప్రాజెక్టుల పరిధిలో పెం డింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష ని ర్వహించారు. కలెక్టరేట్ నుం చి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపా రుదల ప్రాజెక్టుల పనులు స కాలంలో పూర్తయ్యేందుకు భూసేకరణ ప్రక్రియ కీలకమ ని తెలిపారు. పెండింగ్ భూ సేకరణకు సంబంధించి అవ సరమైన నిధుల కొరత లే కుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, భూసేకరణ కో సం రూ.2,800 కోట్లను వి




డుదల చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆమో దం తెలిపారని పేర్కొన్నారు. ప్రాజెక్టుల ద్వారా కొత్త ఆయ కట్టు సృష్టించడమే లక్ష్యం గా భూసేకరణ, పునరావాస ప్రక్రియలను సమాంతరంగా వేగవంతం చేయాలని మం త్రి సూచించారు. భూ సేకర ణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత అధికారులు, జి ల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సా రించి పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల ని ఆదేశించారు. భూసేకరణ, పునరావాస పనుల కారణం గా ప్రాజెక్టుల నిర్మాణ పను లకు ఎలాంటి ఆటంకం కల గకుండా ముందస్తు ప్రణాళి కతో చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. భూసే కరణకు సంబంధించిన స మస్యలను క్షేత్రస్థాయిలో ప రిష్కరించడంతో పాటు, అ వసరమైన చోట నిర్వాసితు లకు పునరావాస చర్యలను సకాలంలో పూర్తి చేయాల ని ఆదేశించారు. ప్రాజెక్టుల పనుల పురోగతి, భూసేకర ణ పరిస్థితిని నిరంతరం ప ర్యవేక్షిస్తూ, పెండింగ్ అంశా ల పరిష్కారానికి శాఖల మ ధ్య సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి సూచించారు. ఈ వీ డియో కాన్ఫరెన్స్‌లో అదన పు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, సం బంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'మన స్త్రీ నిధి'....సభ్యులకు పెన్నిధి!

మన స్త్రీ నిధి యాప్ థంబ్ నేల్

**లక్షెట్టిపేట, ఆగష్టు 20, (ప్రజా జ్యోతి):** మహిళా సంఘాల సభ్యులకు మన స్త్రీ నిధి యాప్ పెన్నిధిగా నిలుస్తోంది. ఆర్థిక అవసరంగా తీసుకొనే స్త్రీనిధి రుణాన్ని వేగవంతం, సులభతరం, అవినీతి రహితం చేస్తూ ప్రభుత్వం సంఘాల సభ్యులకు 'మన స్త్రీనిధి' యాప్ ను అందించింది. గతంలో స్త్రీనిధి రుణం అవసరమైన సభ్యురాలు సంఘం సమావేశంలో తీర్మానించి సీఏకు అందిస్తే, గ్రామైక్య సంఘ సమావేశంలో తీర్మానించి రుణం కేటాయించేవారు. ఈ పద్ధతిలో కొన్ని సంఘాల్లో రుణం అవసరమున్నా సభ్యురాలు తీర్మానికి ఇతర సభ్యులను ప్రాధేయపడటం, కొంతమందికి నజరానగా కొంత డబ్బు ముట్టజెప్పడం, ప్రక్రియ పూర్తి కావడానికి ఆలస్యం జరగడం లాంటి సంఘటనలు జరుగు తున్నట్లు సెర్ప్ అధికారులు గుర్తించారు.

వీటిన్నింటికి శాశ్వత పరిష్కారంగా 'మన స్త్రీనిధి' యాప్ ను అందుబాటులోకి తెచ్చారు. వీరెవరితో సంబంధం లేకుండా సభ్యురాలు నేరుగా స్మార్ట్ ఫోన్లో 'మన స్త్రీనిధి' యాప్ డౌన్ లోడ్ చేసుకొని నేరుగా రుణం దరఖాస్తు చేసుకోవచ్చు. మొదటగా దరఖాస్తు ఆన్లైన్ లో వీవోఏకు వెళ్తుంది. వీవోఏ 24 గంటల్లో దాన్ని అప్రూవల్ చేయాల్సి ఉంటుంది. అలా చేయకుంటే తక్షణం ఏపీఎంకు దరఖాస్తు వెళ్తుంది. ఆమె పరిశీలించి సంబంధిత స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ కు పంపించాల్సి ఉంటుంది. అసిస్టెంట్ మేనేజర్ ఆమోదం తెలిపి రీజనల్ మేనేజర్‌కు పంపి వారి ఆమోదంతో ఉన్నతాధికారులు రుణం మంజూరు చేసి నేరుగా సభ్యురాలు ఖాతాకు జమ చేస్తారు. దీంతో సభ్యురాలు ఇబ్బందులు తొలిగి సత్వర రుణం పొందే అవకాశం లభిస్తుంది.



ఏపీఎమ్, ఎస్ భూమక్

**సభ్యులకు ఎంతో ప్రయోజనం**

**-ఎస్. భూమక్క, ఏపీఎం, లక్షెట్టిపేట**

ఆర్థికాభివృద్ధి సాధించుకోవాలనే సభ్యులకు ఈ యాప్ ఎంతో ప్రయోజనం. సత్వర రుణం పొందటంతో పాటు ఎలాంటి అక్ర మాలకు తావు లేకుండా నేరుగా సభ్యురాలే రుణం పొంది, తిరిగి సక్రమంగా చెల్లించే అవకాశం లభిస్తుంది. సంఘాల సభ్యులందరూ తమ ఫోన్లలో ఈ యాప్ నిక్షిప్తం చేసుకొనేలా అవగాహన కల్పిస్తున్నాం.



పీ.సితార, మన స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్.

**వడ్డీతో సహా వివరాలు తెలుసుకోవచ్చు**

– పీ.సితార, మన స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్

ప్రతి సభ్యురాలు మొదటి నుంచి ఇప్పటి వరకు ఎంత కట్టిందో వారికి వడ్డీ ఎంత వచ్చిందో అనేది కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. చెల్లింపు విషయంలో ఓవర్ డ్యూ 90 రోజులు దాటవద్దు. ఫోన్ పే ద్వారా పేమెంట్ చేయచ్చు. వడ్డీ పడుతుందేమో అనే భయం ఉండదు. ఈ యాప్ ఒక రకంగా సభ్యురాలుకు వరం లాంటిది.

# రహదారుల అభివృద్ధికి చర్యలు.. తగ్గనున్న రాకపోకల ఇబ్బందులు

**– ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కౌన్సిలర్ వినోద్‌కుమార్**



**ఆసిఫాబాద్ ఆగష్టు 21 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలోని 1వ వార్డులో రహదారి మరమ్మతు పనులు చేపట్టడంతో స్థానిక ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తగ్గనున్నాయని కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ తెలిపారు. వార్డులో దెబ్బతిన్న రహదారులను గుర్తించి సంబంధిత అధికారుల సహకారంతో మరమ్మతు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని కౌన్సిలర్ తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. రహదారుల మరమ్మతులతో పాదచారులు, వాహనదారులకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. వార్డులో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వైస్ చైర్మన్ హైమద్, వార్డు ఆఫీసర్ రామయ్య, జవాన్ శ్రీకాంత్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వరాలిచ్చే తల్లి వరలక్ష్మీ - భక్తిశ్రద్ధలతో వ్రతాచరణ

**సిరిసంపదలు, సౌభాగ్యం, సుఖశాంతులు ప్రసాదించాలని మహిళల ప్రత్యేక పూజలు**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 21, (ప్రజాజ్యోతి) :** శ్రావణ మాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఉదయాన్నే ఇళ్లను శుభ్రం చేసుకుని, మంగళస్నానాలు ఆచరించి, కొత్త వస్త్రాలు ధరించిన మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో వరలక్ష్మీదేవిని కలశరూపంలో ఆవాహన చేసి పూజలు నిర్వహించారు. ఇళ్లన్నీ పసుపు, కుంకుమ, పూల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. ఈ పవిత్ర మాసంలో వచ్చే శుక్రవారాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండగా, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది.

**అష్టలక్ష్మీ స్వరూపంగా వరలక్ష్మీదేవి :** వరలక్ష్మీదేవిని అష్టలక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, విద్యాలక్ష్మి, విజయలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, ఆదిలక్ష్మి వంటి లక్ష్మీ స్వరూపాల అనుగ్రహం లభించాలని భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తారు. సంపద అంటే కేవలం ధనం మాత్రమే కాదని, ఆరోగ్యం, జ్ఞానం, ధాన్యం, సంతానం, ధైర్యం, సుఖశాంతులు కూడా సంపదలేనని ఈ వ్రతం తెలియజేస్తుంది.

**సుమంగళి సౌభాగ్యం కోసం ప్రత్యేక పూజలు :** వివాహిత మహిళలు తమ భర్తకు ఆయురారోగ్యాలు, కుటుంబానికి సుఖశాంతులు, సిరిసంపదలు, సౌభాగ్యం కలగాలని కోరుకుంటూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అవివాహిత యువతులు కూడా మంచి వైవాహిక జీవితం, శుభసంతానం, కుటుంబ శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించడం సంప్రదాయంగా ఉంది. వరలక్ష్మీ వ్రతానికి సంబంధించిన చారుమతి కథ కూడా భక్తుల్లో విశేష ప్రాచుర్యం పొందింది. చారుమతి భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించగా వరలక్ష్మీదేవి అనుగ్రహంతో ఆమెకు, ఆమెతో పాటు వ్రతం ఆచరించిన మహిళలకు సకల శుభాలు, సంపదలు కలిగినట్లు పురాణ కథనం వివరిస్తుంది.

పూజలు, వ్రతకథలతో ఆధ్యాత్మిక సందడి : మహిళలు కలశస్థాపన, గణపతి పూజ, వరలక్ష్మీ ఆవాహన, షోడశోపచార పూజ, అష్టోత్తర శతనామార్చన, ధూపదీప నైవేద్యాలు, మంగళహారతులు నిర్వహించారు. అనంతరం వరలక్ష్మీ వ్రతకథను భక్తిశ్రద్ధలతో విని, తొమ్మిది ముడులతో కూడిన తోరాన్ని పూజించి చేతికి ధరించారు. పండ్లు, పిండి వంటలు, తాంబూలాలను అమ్మవారికి సమర్పించి, వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

వరలక్ష్మీ వ్రతం కేవలం సంపద కోసం చేసే ఆచారం మాత్రమే కాకుండా కుటుంబ ఐక్యత, సౌభాగ్యం, సుఖశాంతులు, ధార్మిక జీవన విధానానికి ప్రతీకగా భావిస్తారు. అమ్మవారి కృపతో ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మహిళలు భక్తితో ప్రార్థించారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్..

**నిరుద్యోగ యువతీ యువ కులకు జిల్లా పోలీసుల ఆ ధ్వర్యంలో ఉచిత శిక్షణ**

**కోచింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరూ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ తప్ప నిసరి**

**కోచింగ్ అర్హత పరీక్ష ఆగస్టు 23న ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలి**

**ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న అభ్యర్థులు ఆదిలాబాద్ పట్టణంలోని చైతన్య పాఠశాల, నలంద కాలేజ్‌లో పరీక్ష**

**ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలోని అభ్యర్థులు ఆది లాబాద్ పట్టణంలోని చావర అకాడమీలో పరీక్ష – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 21, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పో లీసు శాఖ ఉద్యోగ నియా మకాల్లో ఎస్సై, కానిస్టేబుల్ తదితర పోస్టులకు సిద్ధమ వుతున్న నిరుద్యోగ యువ తీ యువకులకు ఆదిలాబా ద్ జిల్లా పోలీసుల ఆధ్వ ర్యంలో ప్రాథమిక రాత పరీ క్షకు ఉచిత కోచింగ్ అందిం చనున్నట్లు జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. ఉచిత కోచింగ్‌లో పా ల్గొనాలనుకునే అభ్యర్థులు సమీప పోలీస్ స్టేషన్‌లో వి వరాలను నమోదు చేసుకో వాలని తెలిపారు. రిజిస్ట్రేష న్ చేసుకున్న అభ్యర్థులు ప రీక్ష రాసేందుకు ఈనెల 23 వ తారీఖున ఆదిలాబాద్ స బ్ డివిజనల్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ల అభ్యర్థులు ఆదిలాబాద్ పట్టణంలోని న లంద కళాశాల, చైతన్య పా ఠశాలలో హాజరుకావాలని, అదేవిధంగా ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ స్టేషన్ ప రిధిలో ఉన్న అభ్యర్థులు అ దిలాబాద్ పట్టణంలోని చా వర అకాడమీలో హాజరు కా వాలని తెలిపారు. పరీక్షకు ఈనెల 23 వ తారీఖున ఆ దివారం 9:00 గంటలకు ప రీక్షా కేంద్రాలకు చేరుకోవాల ని సూచించారు. ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభ మవుతుందని, 11 గంటల వరకు పరీక్ష పేపర్ సంబంధి త అభ్యర్థి రిజిస్ట్రేషన్ ప్రక్రి య పూర్తవుతుందని తెలి పారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి, స్థానిక ఆదిలా బాద్ డిటిసి (డిస్ట్రిక్ ట్రైనింగ్ సెంటర్)లో నిష్ణాతులైన ప్రై వేటు అధ్యాపకులచే కాని స్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీ క్షకు కావలసిన అన్ని అంశా లలో ఉచిత శిక్షణ అందిం చనున్నట్లు ఎస్పీ పేర్కొన్నా రు. శిక్షణతో పాటు అభ్యర్థు లకు అవసరమైన స్టడీ మె టీరియల్, నిపుణులచే మా ర్గదర్శకత్వం, రాత పరీక్షకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన క ల్పించనున్నట్లు తెలిపారు.

పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉ న్న యువతీ యువకులు జిల్లా పోలీసుల ఆధ్వర్యం లో అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ సూచించారు. క్రమశిక్షణ తో చదువుతూ, పట్టుదల తో శిక్షణను కొనసాగిస్తే మం చి ఫలితాలు సాధించవచ్చు ని తెలిపారు. ముఖ్యంగా ఈ కోచింగ్ లో శిక్షణ తీసుకొని ప్రాథమిక పరీక్ష లో ఉత్తీర్ణత పొంది, మెయిన్స్ కి అర్హత సాధించిన అభ్యర్థులకు ఉ చిత వసతి, భోజన సదుపా యంతో కూడిన శిక్షణ సైతం అందించబడుతుందని తెలి పారు.

# ఖిరిడీ బ్రిడ్జి కూల్చివేత వెనుక రాజకీయ హస్తం ఎంత?




**– సీసీ రోడ్డు పనుల్లోనే బ్రిడ్జి కూల్చివేత..**

**– నాణ్యతపై అనుమానాలు**

**– నిర్మించిన సీసీ రోడ్డు బిల్లులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్**

**– రోడ్డు లేదు వంతెనలు లేవు..**

**ఉన్న బ్రిడ్జినీ కూల్చివేత.. కెనాల్‌పై బీటీ రోడ్డు**

**వాంకిడి ఆగస్టు 21 ప్రజా జ్యోతి :** వాంకిడి మండల కేంద్రంలోని ఖిరిడీ గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు అదే పనుల్లో భాగంగా ఉన్న బ్రిడ్జి కూల్చివేత వ్యవహారం పలు అనుమానాలకు దారితీస్తోంది గ్రామంలో ఇప్పటికే రోడ్డు వంతెనల సమస్యలు ఉండగా ప్రజలకు ఉపయోగపడుతున్న బ్రిడ్జిని కూల్చివేయడం మరోవైపు నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యతపై ప్రశ్నలు తలెత్తడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



**సీసీ రోడ్డు పనుల్లోనే బ్రిడ్జి కూల్చివేత :** గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సమయంలోనే ప్రజల రాకపోకలకు ఉపయోగపడు తున్న బ్రిడ్జిని కూల్చివేశారు బ్రిడ్జిని తొలగించే ముందు ప్రత్యామ్నాయ రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

రోడ్డు నిర్మాణం కోసం బ్రిడ్జిని కూల్చాల్సిన అవసరం ఏమిటి ? కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు అనుమతులు ఉన్నాయా ? పనులు పూర్తయ్యే వరకు ప్రజల రాకపోకలకు ఏర్పాట్లు ఏమిటి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాల్సి ఉంది.

**సీసీ రోడ్డు నాణ్యతపై ఆరోపణలు :** ఇదిలా ఉండగా నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యత ప్రమాణాలపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించిన మెటీరియల్ సీసీ మందం పునాది క్యూరింగ్ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి నాణ్యతను నిర్ధారించాలని కోరుతున్నారు.

నాణ్యతపై సందేహాలు ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యత పరీక్షలు పూర్తిచేసే వరకు నిర్మించిన సీసీ రోడ్డు పనులకు సంబంధించిన బిల్లులను నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పనుల నాణ్యతపై పూర్తి స్థాయి తనిఖీ నిర్వహించిన అనంతరం మాత్రమే బిల్లుల చెల్లింపుపై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**గ్రామం మీదుగా బీటీ రోడ్డు కావాల్సి ఉండగా కెనాల్‌పైకి ఎందుకు? :** ఖిరిడీ గ్రామం మీదుగా బీటీ రోడ్డు వెళ్లాల్సి ఉండగా గ్రామానికి దూరంగా ప్రాజెక్ట్ కెనాల్‌పై బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం పలు సందేహాలకు కారణమవుతోంది గ్రామ ప్రజలకు నేరుగా ఉపయోగపడే రహదారి మార్గాన్ని పక్కనపెట్టి కెనాల్‌పై రోడ్డు నిర్మించడానికి కారణం ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. బ్రిడ్జి కూల్చివేత సీసీ రోడ్డు నిర్మాణం కెనాల్‌పై బీటీ రోడ్డు నిర్మాణం ఈ నిర్ణయాలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎన్నికల హామీలు ఏమయ్యాయి ? :** ఎన్నికల సమయంలో గ్రామానికి రోడ్లు వంతెనలు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాజకీయ నాయకులు హామీలు ఇచ్చారని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు ప్రస్తుతం రోడ్డు వంతెనల సమస్యలు పరిష్కారం కాకపోగా ఉన్న బ్రిడ్జిని కూల్చివేయడంతో ప్రజలకు ఇబ్బందులు మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జి కూల్చివేత వెనుక రాజకీయ హస్తం ఎంత ?

బ్రిడ్జి కూల్చివేత వెనుక రాజకీయ జోక్యం ఉందనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నప్పటికీ వాటిని నిర్ధారించే అధికారిక ఆధారాలు ఇంకా వెలుగులోకి రాలేదు బ్రిడ్జి కూల్చివేత రోడ్డు నిర్మాణ మార్గం ఎన్నికల హామీలు సీసీ రోడ్డు నాణ్యత వంటి అంశాలు కలగలిసి ప్రజల్లో అనేక సందేహాలకు దారితీస్తున్నాయి.

బ్రిడ్జిని కూల్చివేయాలని నిర్ణయించింది ఎవరు ?

సీసీ రోడ్డు నాణ్యతను అధికారులు పరీక్షించారా ?

నాణ్యతపై సందేహాలు ఉన్నప్పుడు బిల్లులు ఎందుకు చెల్లించాలి ?

గ్రామం మీదుగా వెళ్లాల్సిన బీటీ రోడ్డు కెనాల్‌పైకి ఎందుకు మళ్లింది ?

బ్రిడ్జి కూల్చివేత వెనుక రాజకీయ హస్తం ఎంత? ఈ ప్రశ్నలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఖిరిడీ గ్రామస్తులు కోరుతున్నారు. ముఖ్యంగా సీసీ రోడ్డు పనుల నాణ్యతపై పూర్తి స్థాయి తనిఖీ కొలతలు అవసరమైన నాణ్యత పరీక్షలు పూర్తయ్యే వరకు బిల్లుల చెల్లింపులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రూ"12 లక్షలతో హనుమాన్ ఆలయ అభివృద్ధి

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం**



**నేరడిగొండ, ఆగష్టు 21 (ప్రజాజ్యోతి) :** మండలంలోని లింగట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయ నిర్మాణానికి నియోజకవర్గ ఆలయాల అభివృద్ధి నిధుల నుంచి రూ. 12 లక్షలు మంజూరు చేయించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి గ్రామస్తులు ఘనంగా పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. గోండుగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణంతో గ్రామానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పంద్రం శంకర్, ఆశారావు పటేల్, గంగాధర్, భూమన్న, రామ్, పలుకు జలపతి, గంగాదేవి, కమలాబాయి, అనుబాయి, దేవ్ బాయ్, లక్ష్మీబాయి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీఓకు సర్పంచుల ఘన సన్మానం



**నేరడిగొండ, ఆగష్టు 21 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన గంగా సాగర్ రెడ్డిని మండలంలోని పలువురు సర్పంచులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వడూర్ గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, బుద్ధికొండ సర్పంచ్ మహేందర్ రెడ్డి, పీచర సర్పంచ్ బైరి లింగవ్వ రాజేందర్, మాజీ ఎంపీపీ సజన్, తేజాపూర్ సర్పంచ్ సింగరి వసుంధర నవీన్, నాగమల్యాల్ సర్పంచ్ గోడం నందిని అమృత్, లఖంపూర్ సర్పంచ్ సుజాత గంగాధర్, వాగ్దారి సర్పంచ్ విజయ్, కుంటాల సర్పంచ్ సావిత్రిబాయి వంశీ తదితరులు ఎంపీడీఓను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ గంగా సాగర్ రెడ్డికి సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# మంచిర్యాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**– భక్తిశ్రద్ధలతో పూజలు.. వ్రత మహత్యాన్ని వివరించిన బ్రాహ్మణోత్తములు**




**మంచిర్యాల, 21, ఆగష్టు (ప్రజాజ్యోతి):** శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని మంచిర్యాల పట్టణంలోని మహిళలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాంనగర్, హమాలివాడ, పాత మంచిర్యాల, హైటెక్ సిటీ--కాలేజ్ రోడ్డు, సూర్యనగర్, టైగర్ ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో మహిళలు తమ ఇళ్లలో ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఇళ్లను మామిడి తోరణాలు, పూలతో అలంకరించి, కలశాన్ని ప్రతిష్ఠించి వరలక్ష్మీదేవికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి పారాయణం, నైవేద్య సమర్పణ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రత పవిత్రత, మహత్యాన్ని పూజలు నిర్వహించిన బ్రాహ్మణోత్తములు మహిళలకు వివరించారు. శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం వృద్ధి చెందుతాయని తెలిపారు. వరలక్ష్మీ వ్రతం కేవలం సంపద కోసం మాత్రమే కాకుండా కుటుంబ క్షేమం, ఆయురారోగ్యం, సంతానాభివృద్ధి, సౌభాగ్యం కోసం ఆచరించే పవిత్రమైన వ్రతమని తెలిపారు .వరలక్ష్మీదేవి అష్టలక్ష్మీ స్వరూపంగా భావించబడుతుందని, ఆది లక్ష్మి, ధాన్య లక్ష్మి, ధైర్య లక్ష్మి, గజ లక్ష్మి, సంతాన లక్ష్మి, విజయ లక్ష్మి, విద్యా లక్ష్మి, ధన లక్ష్మి అనుగ్రహం లభిస్తుందని బ్రాహ్మణోత్తములు వివరించారు. భక్తితో వ్రతాన్ని ఆచరించి అమ్మవారిని ప్రార్థిస్తే అష్ట ఐశ్వర్యాలు సిద్ధించి, మనోవాంఛలు నెరవేరి, కుటుంబంలో సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో దురితాలు తొలగి, సర్వశుభాలు కలగాలని ఆకాంక్షించారు. వ్రతం అనంతరం మహిళలు పరస్పరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ముత్తైదువులకు పసుపు, కుంకుమ, గాజులు, పండ్లు, తాంబూలం తదితర మంగళద్రవ్యాలను అందజేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు మంచిర్యాల పట్టణంలోని మహాలక్ష్మీ అమ్మవారు కొలువై ఉన్న ఆలయాల్లో కూడా వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల్లో అమ్మవారిని విశేషంగా అలంకరించి సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాల కోసం ప్రార్థనలు చేశారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఇళ్లలో, ఆలయాల్లో మహిళల సందడితో మంచిర్యాల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా "జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2026" ఎంపికకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఈ అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే సిటీఈ, డైట్, కేజీబీవీ, టీజీఆర్‌ఈఐఎస్, ఐఏఎస్ఈ, మోడల్ స్కూల్స్ తదితర విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

**27వ తేదీతో గడువు ముగింపు:**

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 27, 2026 చివరి తేదీగా నిర్ణయించారు. గడువు ముగిసిన అనంతరం అందే దరఖాస్తులు, ప్రతిపాదనలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని అధికారులు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు నిర్ణీత గడువులోగా సంబంధిత మార్గదర్శకాలను అనుసరించి తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు. అవార్డు ఎంపికకు సంబంధించిన పూర్తి వివరాలు, మార్గదర్శకాలు మరియు ఇతర సమాచారాన్ని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి రచనలు దోహదం చేస్తాయి

'బడి మొగ్గలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి బ్యూరో ): పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి డా. భీంపల్లి శ్రీకాంత్ రచించిన 'బడి మొగ్గలు' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితానికి దిశానిర్దేశం చేసే




పాఠశాలలు, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రతిబింబించేలా పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. రచయితకు ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవభావం ఈ రచన ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా ఇలాంటి రచనలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఐ. విజయకుమారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేలా 'బడి మొగ్గలు' పుస్తకం రూపుదిద్దుకుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తే వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, జి.సి.డి.ఓ. అస్రాఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మల్దకల్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ సరుకులు పొందే సౌకర్యం కలుగుతుందని సర్పంచ్





తెలిపారు.డిజిటల్ విధానంతో రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి,అవినీతికి తావు లేకుండా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు."ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం.పేదల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం"అని సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీవో యాదగిరి,పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,ఉపసర్పంచ్ లక్ష్మి నర్సింహా,వార్డు సభ్యులు శివ,వెంకటేష్,గ్రామస్తులు శివన్న,కురువ నర్సింహా,అశోక్,ప్రశాంత్, రంగస్వామి,అంజి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి,ఆగస్టు 21 (ప్రజా జ్యోతి): మార్చల గ్రామానికి చెందిన నీరటి చంద్ర మౌళి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో



కలిసి 5000/– రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్య పడుతూ అండగా ఉంటామని ఆ కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య మాజీ సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్, విజయ డైరీ చైర్మన్ శ్రీశైలం, వార్డు సభ్యులు కిషోర్,,మల్లేష్,బాలరాజ్, మేకల బాలరాజు, నాయకులు తాండ్ర తిరుపతి,శేఖర్, రాంరెడ్డి, యాదగిరి రెడ్డి, ఐలయ్య, గిరి,పురుషోత్తం, వెంకటయ్య ఉన్నారు.

# రూపారెడ్డి హత్యకు బాధ్యులను కఠినంగా శిక్షించాలి

విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి,ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
గద్వాల కలెక్టరేట్ ముట్టడికి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయుల పిలుపు

గద్వాల ఆగస్టు 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్న నేపథ్యంలో,ఘటనకు కారణమైన వారిని గుర్తించి



చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గద్వాల కలెక్టరేట్‌ను ముట్టడించి నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు.రూపారెడ్డి హత్య ఘటన విద్యా వ్యవస్థలో నెలకొన్న కొన్ని ఆందోళనకర పరిస్థితులను మరోసారి వెలుగులోకి తెచ్చిందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు,క్రమశిక్షణ,మంచి–చెడు విచక్షణ, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలను కూడా బోధించాల్సిన అవసరం ఉందన్నారు.

**విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలి:**

విద్యార్థి దశ భవిష్యత్తుకు పునాది వేసుకునే కీలక సమయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.చెడు స్నేహాలు,మత్తు పదార్థాలు,హింసాత్మక ఆలోచనలు,సోషల్ మీడియా దుష్ప్రభావం,తప్పుడు మార్గాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు.తమను మందలించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై కోపం పెంచుకోకుండా,వారి సూచనలను సానుకూలంగా స్వీకరించాలని కోరారు.

**ఉపాధ్యాయులది కీలక బాధ్యత:**

విద్యార్థులను కేవలం మార్కుల కోసం కాకుండా బాధ్యతాయుతమైన,మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.విద్యార్థి తప్పు చేసినప్పుడు అవమానించడం,అందరి ముందు కించపరచడం కాకుండా వారి మానసిక స్థితిని అర్థం చేసుకుని కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల్లో వ్యసనాల లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు అవసరమైతే నిపుణుల సహాయం తీసుకోవాలని కోరారు.ఇటీవల గద్వాల జిల్లాలో విద్యార్థినిని అవమానించిన ఘటనపై




కూడా తీవ్ర చర్చ జరిగిన విషయాన్ని వారు ప్రస్తావించారు.మార్కులు ఎంత ముఖ్యమో,విద్యార్థుల మానసిక గౌరవం,భద్రత కూడా అంతే ముఖ్యమని ఈ ఘటనలు గుర్తుచేస్తున్నాయని అన్నారు.


**పాఠశాలల్లో కౌన్సెలింగ్ తప్పనిసరి చేయాలి:**

ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని,విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లల స్నేహాలు,ఆన్‌లైన్ కార్యకలాపాలు,ప్రవర్తనలో మార్పులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు.రూపారెడ్డి హత్య ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నిజానిజాలను నిర్ధారించాలని,బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు."విద్యార్థికి విద్యతో పాటు విలువలు నేర్పాలి.ఉపాధ్యాయుడికి బోధనతో పాటు బాధ్యత ఉండాలి.పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి"అని వారు పేర్కొన్నారు.

## ఆర్అండ్ఆర్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి

గద్వాల ఆగస్టు 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు,ఆర్అండ్ఆర్ (పునరావాసం, పునరావాస పునరుద్ధరణ) సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను





ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి భూసేకరణ,ఆర్అండ్ఆర్,అటవీ అనుమతులు తదితర అంశాలపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు రమేష్‌బాబు,శ్రీధర్,శ్రీనివాసులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రాజెక్టుల వారీగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు నిర్ణీత గడువులోగా పరిహారం చెల్లించాలని సూచించారు.ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదలై కలెక్టర్ పీడీ ఖాతాల్లో జమ కావడమే పరిహారం చెల్లింపు పూర్తయినట్లు కాదని,మంజూరైన మొత్తం సంబంధిత లబ్ధిదారుడికి చేరడమే అసలు లక్ష్యమని స్పష్టం చేశారు.అవసరమైన ప్రక్రియలు పూర్తై నిధులు అందుబాటులో ఉన్న చోట వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి అడ్డంకిగా ఉన్న అటవీ సమస్యలు,పెండింగ్ చెల్లింపులు, క్లియరెన్సులు తదితర అంశాలను గుర్తించి ఇరిగేషన్ శాఖకు వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం స్థాయిలో జోక్యం అవసరమైన అంశాలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. భూసేకరణ,పరిహారం చెల్లింపులు,ఆర్అండ్ఆర్, అటవీ సమస్యలు,ఆర్థిక అనుమతులు,టోకెన్లు తదితర ఆర్థిక,ప్రక్రియాపరమైన కారణాలతో ఏదైనా సాగునీటి ప్రాజెక్టు ఆలస్యమవుతున్నట్లయితే సంబంధిత కలెక్టర్,చీఫ్ ఇంజినీర్ సమస్యను స్పష్టంగా గుర్తించి ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు.ఆయా సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.గద్వాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో వచ్చిన వారికి మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని రామ్‌నగర్ కాలనీలో ఆయన పర్యటించి ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. కాలనీలో పరిసరాలను పరిశీలించిన కలెక్టర్.. ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం వంటి లక్షణాలతో వచ్చే వారిని గుర్తించి అవసరాన్ని బట్టి మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా నిల్వ నీటిని తొలగిస్తూ పారిశుద్ధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు.


అనంతరం రామ్‌నగర్ కాలనీలోని మున్సిపల్ పార్కును కలెక్టర్ పరిశీలించారు. పార్కు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫైల్ పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలో నిరుపయోగంగా ఉండి అభివృద్ధికి నోచుకోని పార్కులను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కులను అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం కేడీఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానాను కలెక్టర్ సందర్శించి ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని



వైద్య సిబ్బందిని ఆదేశించారు. పాము, కుక్క కాటు బాధితులకు అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరాన్ని బట్టి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బస్తీ దవాఖానాలో మందుల నిల్వలు, వైద్య సేవలు, రోగుల వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, స్థానిక కౌన్సిలర్ పరుశురాం, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నోటీసుల జారీ,విచారణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

గద్వాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల మేరకు,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధరూర్ మండల



తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.మ్యాపింగ్ కాని, వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను సంబంధిత ఓటర్లకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు.నోటీసులు జారీ చేసిన అనంతరం విచారణ ప్రక్రియకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని,నిర్ణీత గడువులోగా విచారణను పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి,అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత బీఎల్ఓలు, మండల ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఓటరు జాబితా సవరణలో పారదర్శకత,ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ నందిని,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయాలి

బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా
విద్యార్థులను క్రిమినల్స్ అనడం సరికాదు: గువ్వల బాలరాజు

వనపర్తి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ ఎస్‌బీఐ సమీపంలో ధర్నా నిర్వహించారు. జిల్లా యువమోర్చా అధ్యక్షుడు అరవింద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో




విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించలేక సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని తెలిపారు. దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలుగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులను అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు. 'క్రిమినల్ పనులు చేసే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాడు.. అందుకే విద్యార్థులను క్రిమినల్స్ అంటున్నారు' అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. తాను వనపర్తిలోనే జన్మించి విద్యాభ్యాసం కొనసాగించానని, విద్యార్థుల సమస్యలు తనకు తెలుసన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అందె బాబయ్య, సబిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్‌రెడ్డి, మంటంపల్లి పురుషోత్తంరెడ్డి, రామన్నగారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్‌గౌడ్, కల్పన, బందారు కుమారస్వామి, శివారెడ్డి, కృష్ణగౌడ్, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, కౌన్సిలర్ విజయ్, నక్క మహేష్, కదిరి మధు, కొమ్ము శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం వనపర్తిలో అయుత చండీ, అతిరుద్ర మహాయాగాలు

ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 13 వరకు మహోత్సవాలు
భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

వనపర్తి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): విశ్వశాంతి, లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో 15 రోజుల పాటు అయుత చండీ, అతిరుద్ర మహాయాగాలు, మహాభిషేకాలు, యజ్ఞయాగాదులు నిర్వహించనున్నట్లు శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ తెలిపారు. శ్రీకృష్ణ కాలచక్రం ఆధ్వర్యంలో ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 13 వరకు మర్రికుంట పాలకేంద్రం వెనుక వైష్ణవాయతనంలో అయుత చండీ, అతిరుద్రం, శ్రీసీతారామ సామూహిక పీఠాభిషేకంతో పాటు 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వామీజీ దివ్య మంగళాశీస్సులతో జరిగే ఈ మహోత్సవాల్లో పురుషసూక్త పూర్వక మహాగణపతి, మహాసుదర్శన, లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్భాగవత పారాయణం, వివిధ హోమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ప్రకృతి వైపరీత్యాలు తొలగి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని యాగాల్లో సంకల్పం చేయనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళా సాధికారత, సమాజంలో ధర్మాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. సమాజానికి మంచి సందేశాన్ని అందించే ఈ మహోత్సవాలను భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీకృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆకాంక్షించారు.

## ఎన్నికల సంఘం కార్యదర్శిని కలిసిన కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21, (ప్రజా జ్యోతి) :** భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్‌కుమార్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని హరిత కాకతీయ వద్ద నవీన్‌కుమార్‌ను కలిసి మొక్కను అందజేశారు.

వరంగల్, ములుగు జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై పర్యటనలో భాగంగా నవీన్‌కుమార్ హరిత కాకతీయకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో పాటు అదనపు కలెక్టర్ ఎన్.రవి, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ వై.వి.గణేష్, ఇతర అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

శుక్ర, శనివారాల్లో వరంగల్, ములుగు జిల్లాల్లో పర్యటించనున్న నవీన్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి బీఎల్ఓలతో మాట్లాడనున్నారు. నవీన్‌కుమార్‌ను కలిసిన వారిలో హనుమకొండ తహసీల్దార్, ఏఈఆర్ఓ రవీందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్‌సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## 22-ఏ భూముల జాబితాపై సమగ్ర విచారణ చేయాలి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21, (ప్రజా జ్యోతి):** జిల్లాలో 22-ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు హనుమకొండ కలెక్టరేట్‌లో డీఆర్ఓకు కలెక్టర్ తరఫున వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 22-ఏ నిషేధిత భూముల జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్వయంగా అంగీకరించిన నేపథ్యంలో.. హనుమకొండ జిల్లాలోనూ జాబితా రూపకల్పనలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు 22-ఏ భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ శాఖలో జరిగిన తప్పిదాలకు సంబంధిత శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని సంతోష్‌రెడ్డి కోరారు. పార్టీ డిమాండ్లను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పులిసరోతం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జయంత్‌లాల్, సంద్ర మధు, రాష్ట్ర నాయకులు కందగట్ల సత్యనారాయణ, రావుల కిషన్, నను నాయక్, మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, జిల్లా, రాష్ట్ర నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ



**చిట్యాల(ప్రజా జ్యోతి) ఆగస్టు 21 :** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించారు.

చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో వైద్య సేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంపై సిబ్బందిని అభినందించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. రోగుల నమూనాలను టీ-హబ్‌కు పంపించి పరీక్షల నివేదికలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని, ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వార్డుల్లో ర్యాక్‌లు, డిస్పోజల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అల్ట్రాసౌండ్ యంత్రం ప్రోబ్ సమస్యను పరిష్కరించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, పాము, తేలు వంటి విష జంతువుల కాటుకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తనిఖీలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీకాంత్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, తహసీల్దార్ వసంతరావు, వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ విభేదాలతో గ్రామాభివృద్ధికి ఆటంకం..!

- పోర్టల్‌లో కనిపించని కిచెన్ షెడ్ రికార్డులు..
అధికారులు తక్షణమే స్పందించాలి
-షాపూర్ సర్పంచ్ తుత్తూరు రమ
- రవి యాదవ్





**సంగెం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** మండలంలోని షాపూర్ గ్రామంలో గత బీఆరెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకరించకపోవడం దారుణమని షాపూర్ గ్రామ సర్పంచ్ తుత్తూరు రమ రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

శుక్రవారం రోజున ఆమె విలేకరులతో మాట్లాడుతూ..గతంలో తన భర్త తుత్తూరు రవి యాదవ్ ఉపసర్పంచ్‌గా పనిచేసిన సమయంలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్ బాక్స్ కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా పనులను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తుండగా, టాయిలెట్ బాక్స్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయని, అయితే కిచెన్ షెడ్ వివరాలు మాత్రం పోర్టల్‌లో కనిపించడం లేదని పేర్కొన్నారు.

ఈ సమస్యను పరిష్కరించి, పాఠశాల అభివృద్ధి రికార్డులను పూర్తి చేసేందుకు పంచాయతీ సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టగా, పాలకవర్గ సభ్యులు రాజకీయ విబేధాలతో తీర్మానానికి అంగీకరించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. గ్రామాభివృద్ధి, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి కిచెన్ షెడ్ వివరాలను ఆన్‌లైన్ చేయిచేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తుత్తూరు రమ రవి యాదవ్ కోరారు.

## డైపర్ సంస్కృతి మాది కాదు...మీది..!







- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలి
- పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేని సుస్మితకు సవాల్ విసిరిన మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్
- పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి..

**సంగెం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత పటేల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సంగెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సుస్మిత వెంటనే తన మాటలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొండా సుస్మితకు కనీస సభ్యత్వం కూడా లేదని, దమ్ము, ధైర్యం ఉంటే వార్డు మెంబర్‌గా పోటీ చేసి గెలవాలని ఇండ్ల రవికుమార్ సవాల్ విసిరారు.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందగట్ల నరహరి మాట్లాడుతూ, ప్రజాదరణ ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేను, సీఎంను విమర్శించే స్థాయి సుస్మితకు లేదన్నారు. గత ఎన్నికల్లో పరకాల నుండి సుస్మిత తల్లి సురేఖ పోటీ ఓడిపోయిందని, రేవూరి ప్రకాష్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారని గుర్తుచేశారు. జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలపై చిల్లర వ్యాఖ్యలు చేయడం కొండా సుస్మిత అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తి క్రమశిక్షణ తప్పి మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజాదరణ ఉన్న నాయకుడని, ఆయనపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన సెగను ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ గౌడ్ మాట్లాడుతూ..

పరకాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై చిల్లర కామెంట్లు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిలపై కొండా సుస్మిత చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయానుభవం లేని వ్యక్తులు నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా తన వైఖరి మార్చుకుని క్షమాపణలు చెప్పాలని స్పష్టం చేశారు.

ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దండా నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మాట్లాడుతూ.. నాలుగు పర్యాయాలు గెలిచి పరకాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రేవూరిని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మాజీ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఏకైక వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సుస్మితపై కాంగ్రెస్ అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుని, ఆమెను పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మాజీ జెడ్పీటీసీ వీరమ్మ, సర్పంచులు వేల్పుల రాజు యాదవ్, పులి రమేష్, శ్రీనివాస్ రావు, నాలం వీరస్వామి గౌడ్, గుగులోత్ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచులు గుడా విజయ్, ఆగపాటి రాజు, సీనియర్ నాయకులు కాగితాల జగన్నాథాచారి, గోపతి రవి యాదవ్, కన్నెబోయిన స్వామి, కావటి వెంకటయ్య యాదవ్,రొట్టె రమేష్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు, మండల అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

- మీడియా జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్





**ఆత్మకూరు, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల మండలాల పరిధిలో పనిచేస్తున్న మీడియా జర్నలిస్ట్ పుల్ల రవీందర్‌పై జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని ఆయన అన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిలో ఏ1 ముద్దాయిని కాపాడుతున్న పోలీసులు, స్థానిక అధికార పార్టీ నాయకులు, కావున తక్షణమే చర్యలు తీసుకుని, బాధిత జర్నలిస్టుకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కందుకూరి నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ఇంచార్జి, మొక్కిరాల జనార్దన్ రావు, మాచర్ల నగేష్, టీడీపీ, బిఆర్ఎస్, బీజేపీ, ఎమ్మార్పిఎస్, బిఎస్పి అన్ని పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాసంఘాలు, పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి దంపతులు



**సంగెం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో మాజీ ఎంపిపి కందగట్ల కళావతి నివాసంలో శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవం శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేసి, వేద మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో వ్రత పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపిపి కందగట్ల కళావతి మాట్లాడుతూ... శ్రావణ మాసంలో మహాలక్ష్మిని పూజించడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. సంగెం మండల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, సకల ఐశ్వర్యాలతో విలసిల్లాలని, అమ్మవారి దివ్య ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ పూజా కార్యక్రమంలో పురోహితుడు అప్పే నాగర్జున శర్మ జిల్లా కాంగ్రెస్ ర్టీ ప్రధాన కార్యదర్శి కండగట్ల నరహరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విజ్ డమ్ హై స్కూల్‌లో వృక్షారోపణ

- ఏక్ పేడ్ మా కే నామ్ నినాదంతో వృక్ష సంపదను పెంచేందుకు అవగాహన




**నర్సంపేట, ఆగస్టు 21(ప్రజా జ్యోతి) :** ఎన్సిసి10( టి) బెటాలియన్,వరంగల్ వారి ఆదేశాల మేరకు విజ్ డమ్ హై స్కూల్ లో ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో వృక్షారోపణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్సిసి క్యాడేట్ల తో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్,డైరెక్టర్ జావేద్ లు విద్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు.ప్రతీ విద్యార్థి తమ ఇంటి పరిసరాల్లో,ఖాళీస్థలాల్లో వివిధ రకాల మొక్కలను విరివిగా నాటాలని,వర్షాభావ పరిస్థితులను అరికట్ట వచ్చని, స్వచ్ఛమైన గాలిని భవిష్యత్తరాలకు అందించగలమని,తద్వారా ప్రశాంత జీవనాన్నిగడపవచ్చని వారు తెలిపారు.మొక్కలు లేని మానవ జీవనం అంధకారమని ఎన్సిసి క్యాడట్ లకు విద్యార్థులకు సవివరంగా తెలియజేస్తూ అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపొందించమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, అకాడమిక్ ఇన్‌చార్జ్ నాజియా ఇక్బాల్,ప్రీ స్కూల్ ఇన్చార్జి హారిక,ఏఎన్ఓ ఒ సెకండ్ ఆఫీసర్ ప్రశాంత్, ఉపాధ్యాయులు వీరభద్రయ్య , రవీందర్,రఘుపతిరెడ్డి , శివరాజ్,రాము,స్వామి,ఎన్సిసి క్యాడట్స్ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సంగెం ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి అభినందనల వెల్లువ..!

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్‌కు ఘన సన్మానం



**సంగెం, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి) :** సంగెం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వేల్పుల అనిల్ యాదవ్ కు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా షాపూర్ గ్రామ సర్పంచ్ తుత్తూరు రమ-రవి యాదవ్ ఆయనను సంగెం మండల కేంద్రంలో కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజ హితమే ధ్యేయంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనిల్ యాదవ్ విలేకరుల సంక్షేమానికి, గ్రామాల్లోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన ఎన్నికకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు, శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, శ్రేయోభిలాషులకు అనిల్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా పోరాడుతానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి గాయపు రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే నా ప్రథమ కర్తవ్యం

- శివరామపురం ఉచిత మెగా హెల్త్ క్యాశీప్ విజయవంతం
- సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో శుక్రవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ వారి సౌజన్యంతో ప్రారంభించిన సర్పంచ్ శీల హేమలత రత్నాకర్ రెడ్డి. సందర్భంగ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యం అని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, కాళ్ల నొప్పులకు, నడుము నొప్పులకు, జ్వరములకు సుమారుగా 150 మంది గ్రామ ప్రజలు వైద్య సేవలు పొందినారు.

ఇట్టి మెగా క్యాంపులో మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ కోట నరేష్ ఎండి జనరల్ ఫిజీషియన్ మరియు వారి వైద్య బృందం పాల్గొని రెండు మూడు రోజులకు సరిపడ ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కాయతోజు ఉపేంద్ర చారి, రావు రాజిరెడ్డి, పసునూరి ప్రభాకర్ రెడ్డి, నాగపురి యాకయ్య, నాగపురి శ్రీనివాస్, తోజు శ్రీనివాస్, కుక్కల మహేందర్, కాయితోజు బ్రహ్మయ్య చారి, చెడుపాక అంజయ్య మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గుండెపోటుతో మరణించిన దుంపల స్వరూప కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 21 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల వెంకన్నగ భార్య దుంపల స్వరూప కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఓదార్చి 50 కేజీల బియ్యం సహాయం చేసిన గ్రామసర్పంచ్ శీల హేమలత రత్నాకరరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఆపదలో అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితోజు ఉపేంద్ర చారి, రావు రాజిరెడ్డి పసునూరి ప్రభాకర్ రెడ్డి, నాగపురి యాకయ్య, శ్రీనివాస్,తాటికాయల రఘుపతి, చెడుపాక రవి, కాయితోజు శ్రీనివాస్, చేనబోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

### గబ్బెట కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గబ్బేట కొమురయ్య మనుమడు బిట్టు (3)అనారోగ్యంతో మరణించగా, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, బొమ్మేనేని సురేందర్ గుడెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి వార్డ్ నెంబర్ గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా దాసరి మంజుల



తుంగతుర్తి, ఆగస్టు 21,(ప్రజా జ్యోతి): బిజెపి పార్టీ మహిళా మోర్చా సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలీగా మండల పరిధిలోని వెంపటి గ్రామ ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నాళ్లుగా బీజేపీలో కొనసాగుతూ గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మంజులకు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా అవకాశం కల్పించారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, స్థానిక బీజేపీ నేతలు తనపై పెట్టిన నమ్మకానికి తగినట్టుగా పార్టీకి సేవలందిస్తానని ఈ సందర్భంగా మంజుల పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కంచర్ల నర్సిరెడ్డి, నాయకులు గుండ్ల సత్యనారాయణ, గుండగాని అంజయ్య, అబ్బగాని ఎల్లయ్య, గుండ గాని మల్లయ్య, పోన్నం రాములు తదితరులు మంజులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రిన్సిపల్ రూప రెడ్డికి ఘన నివాళులు

### నిందితులను కఠినంగా శిక్షించాలి
### బిస్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి డిమాండ్

భువనగిరి, ఆగస్టు 21(ప్రజాజ్యోతి): బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటి ప్రాంగణంలో,ఇటీవల దుర్మార్గుల చేతిలో హత్యకు గురైన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ రూపా రెడ్డిని అతి



దారుణంగా హత్య చేయడంను నిరసిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం తలదించుకోనేలా ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడంతో ఉపాధ్యాయులు భయానికి లోనవుతున్నారు.అందువలన ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా ప్రత్యేకమైన,చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బసవరెడ్డి,కోశాధికారి ప్రభాకర్ రెడ్డి,రవి కుమార్,మల్లేశం గౌడ్,రమేష్, శ్రీనివాస్ రావు శ్రీనివాస్,జార్జ్,జోసెఫ్,విద్యా సాగర్, అరుణకుమారి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు..
### "ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి"

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి): వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలవ్యాప్తంగా శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో లక్ష్మీనారాయణ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.





అదేవిధంగా శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ శంకర మహిళా భజన మండలి ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలు, ఆలయాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలతో అమ్మవారిని అలంకరించి మంగళహారతులు సమర్పించారు. మహిళలు భజనలు, మంగళగీతాలతో ఆలయాలను ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. సుమంగళీ సౌభాగ్యం, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని వరలక్ష్మీదేవిని ప్రార్థిస్తూ మహిళలు వ్రతాలు ఆచరించారు. దీంతో మండలవ్యాప్తంగా ఆలయాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దు

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లే పరమేష్

నార్కట్ పల్లి, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి ): పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని మలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ అన్నాడు.శుక్రవారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పాలిటెక్నిక్ కోర్సు కు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 ద్వారా డిప్లమా కోర్సులను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఐటిఐ ఏటీసీ లతో అనుసంధానం చేయాలని నిర్ణయం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడమే అని విమర్శించాడు. పాలిటెక్నిక్ అనేది ఒక ప్రత్యేకమైన సాంకేతిక విద్యావ్యవస్థ అని దీని ప్రమాణాలు పెంపొందించాల్సింది పోయి ఇతర ప్రాథమిక శిక్షణ కోర్సులతో అనుసంధానం చేసి దాని ప్రాధాన్యత తగ్గించడం చాలా దుర్మార్గమైన నిర్ణయం అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.



## రూపారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ.. ట్రస్మా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ఎమ్మెల్యే, అధికారులకు వినతిపత్రాల అందజేత

మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ): ఇటీవల విద్యార్థుల చేతిలో దారుణ హత్యకు గురైన నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపా రెడ్డి హత్య ను ఖండిస్తూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల, ఉపాధ్యాయుల భద్రత, గౌరవం, విద్యా వాతావరణ పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారంమిర్యాలగూడలోనితెలంగాణ రేకగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో పాఠశాలలు మూసివేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రూప రెడ్డి మృతిని తీవ్రంగా ఖండిస్తూ, మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పాఠశాల యాజమాన్యాలు మరియు ఉపాధ్యాయులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు . ఈ నేపథ్యంలో తాము సూచించే పలు అంశాలపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఉపాధ్యాయుల స్వేచ్ఛ, భద్రతకు చట్టపరమైన రక్షణ,విద్యా హక్కు చట్టం మరియు సంబంధిత విద్యా చట్టాల పరిధిలో ఉపాధ్యాయులు తమ విధులను స్వేచ్ఛగా, భయరహిత వాతావరణంలో నిర్వహించేలా తగిన రక్షణాత్మక నిబంధనలు మరియు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు మరియుఉపాధ్యాయులపై తరచుగా జరుగుతున్న బెదిరింపులు, దాడులు, వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని,విద్యార్థుల క్రమశిక్షణ, ప్రవర్తన, భవిష్యత్తు పట్ల తల్లిదండ్రుల బాధ్యతను పెంచే విధంగా ప్రభుత్వం, ప్రజా సంఘాలు మరియు విద్యా సంస్థలు కలిసి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.యువతను మత్తు పదార్థాల బారిన పడకుండాకాపాడేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ విక్రయాలు, సరఫరా మరియు వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాలలకు చుట్టుపక్కల ఉన్న షాపులు, ఇతర వాణిజ్య కేంద్రాల్లో తరచుగా తనిఖీలు నిర్వహించి, విద్యార్థు లకు మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువులు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాల న్నారు.విద్యార్థినులు, మహిళాఉపాధ్యాయుల భద్రత కోసం షీ టీం సభ్యుల సంఖ్యను పెంచి, వారి పనితీరును మరింత మెరుగుపర చాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలఉపాధ్యాయులకు చట్టపరమైన అంశాలు, సైబర్ భద్రత, డ్రగ్స్ నివారణ, విద్యార్థుల ప్రవర్తన, మహిళా భద్రత తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను గుర్తిస్తూ,ఉపాధ్యాయుల గౌరవం మరియు ప్రతిష్టను పెంచే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అసాంఘిక శక్తులు, సంఘవ్యతిరేక వ్యక్తులు లేదా ఇతరుల నుంచి పాఠశాలయాజమాన్యాలు మరియు ఉపాధ్యాయులకు ఎలాంటి బెదిరింపులు, దాడులు జరగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలయాజమాన్యాలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి త్వరగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక నోడల్ అధికారి/హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అత్యవసర ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రూపారెడ్డి దారుణ హత్య వంటి ఘటనలు పునరావృతం కాకుండా, భవిష్యత్తులో ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయిని మరియు పాఠశాల యాజమాన్యం భయరహితంగా, గౌరవప్రదంగా తమ విధులను నిర్వహించే వాతావరణం కల్పించాలని కోరుతున్నామన్నారు. అనంతరం తమ వినతులను పరిశీలించాలంటూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఆర్డీవో రమణారెడ్డి, డి.ఎస్.పి రవి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ,శ్రీరామ కవచం నాగరాజు,వంగాల నిరంజన్ రెడ్డి ,మారుతి అమరేందర్ రెడ్డి,అలుగువెల్లి శ్రీనివాస్ రెడ్డి, కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, కే కే జయరాజన్, అయ్యన్న, శ్రీపతి శ్రీనివాస్ ,సాయి శ్రీనివాస్, మహమ్మద్, మల్లు రవీందర్ రెడ్డి, కందాల శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి వరప్రసాద్, నీలిమ,చంద్రకళ,అనిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలి...!

### గిరిజన విద్యార్థి సంఘం నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గిరిజన విద్యార్థి సంఘం, ఎల్ హెచ్ పి ఎస్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు హాజరై సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ,ఎస్సి ,ఎస్టీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సి , ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.బిసి ,ఎస్సి ,ఎస్టీ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. విద్యార్థి సంఘాలు చేపడుతున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇంధల్ రాథోడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకట్, ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ కోటియా నాయక్, ఉపాధ్యక్షుడు లావూరి రవీందర్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైదా నాయక్, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేతేపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ, ఆగస్టు 21(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం, కేతేపల్లి గ్రామంలో సి ఆర్ ఆర్-ఎస్ సి పి నిధులు రూ.10 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు, రైతుల పంట పొలాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు అవసరమైన అన్ని రోడ్డు సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు తీసుకుంటామని, గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. గిరిజన తండాలు, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతూ, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వాంకుడావత్ బిక్కు నాయక్, జిల్లా కార్యదర్శి లోకసాని కృష్ణయ్య, స్థానిక సర్పంచ్ కేతావత్ పద్మ-భీమ్ సింగ్ నాయక్, కోతి యుగేందర్ రెడ్డి, వాంకుడావత్ పాపా నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులికంటి సుధాకర్, బైరెడ్డి కొండల్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య, మండలానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, కేతావత్ హేమ్లా నాయక్, నీలం ఆంజనేయులు, ఎలుక జాలాంధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాములు, కేతావత్ శంకర్, వార్డు మెంబర్లు స్వామి నాయక్, వడ్త్య రాము, పల్స రమేష్, జరుపుల భాష, కొత్తపల్లి వెంకటయ్య, గ్యామా, మధు నాయక్, గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ' సర్ 'ఓటు మిస్ అయ్యిందా..ఆందోళన వద్దు...!

### బి ఎల్ ఓ లను కలిసి సరి చేసుకోండి

మిర్యాలగూడ,ఆగస్టు 21, ( ప్రజాజ్యోతి ): ఓటర్ జాబితా విస్తృత సవరణ (సర్)లో ఓటర్ గా మిస్ అయినవారు ఆందోళన చెందవద్దని, బిఎల్ఎ, బి ఎల్ ఓ లని కలిసి సరి చేసుకునే అవకాశం ఉందని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో మ్యాపింగ్ కానీ ఓటర్లు 5,304 కాగా, కొన్ని తప్పులున్న ఓటర్లు 39,160 ఉన్నారని వాటిని సరి చేసేందుకు బిఎల్ఓలను ఓటర్లు కలవాలని సరి చేసుకోవాలని మిర్యాలగూడ నియోజకవర్గం ఎఇఆర్ఓ, తహసీల్దార్ పి.శ్రీనివాస్ కోరారు. ప్రత్యేక ఓటర్ సవరణ నమోదు (ఎస్ఐఆర్) సర్వే జరిగిన తర్వాత మ్యాపింగ్ కాని ఓటర్లు మిర్యాలగూడ మండలం, పట్టణంలో మాపింగ్ కానివి 3714, చిన్న తప్పులున్న ఓటర్లు 18,772 మంది ఉన్నారని, అడవిదేవులపల్లి మండలంలో మ్యాపింగ్ కానివి, 94, చిన్న తప్పులున్న3402, దామరచర్లలో మ్యాపింగ్ కానివి 608, తప్పులున్నవి 3014, మాడ్గులపల్లిలో మ్యాపింగ్ కానివి 599, తప్పులున్నవి 3079, వేములపల్లిలో మ్యాపింగ్ 289, తప్పులున్నవి 896ఓటర్లున్నారని తెలిపారు. డిఎఓ, మునిసిపల్ కమీషనర్, తహసీల్దార్ లు గ్రామ, వార్డు సభలు నిర్వహించి ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ కాని వారు, పేర్లు తదితర విషయాలు తప్పులున్న వారు ఆధారాలు సమర్పించి సరి చేసుకోవాలని కోరారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ సైదిరెడ్డి ఉన్నారు.



## ఘనంగా శ్రావణ మాసపు వరలక్ష్మి వ్రతాలు

### భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు

మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పవిత్ర శ్రావణ మాసపు మొదటి శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





మహిళా భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. వేకువ జామున మహిళలు అభ్యంగన స్నానాలు ఆచరించి, ఇంటిలోనే మంట పాలు ఏర్పాటు చేసుకుని కొందరు, మరికొందరు దేవాలయాలకు చేరుకొని సామూహిక వరలక్ష్మి వ్రతాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నోములు అనంతరం వాయనాలు అందజేశారు. తమ కుటుంబంతో పాటు పల్లెలంతా సుభిక్షంగా విరాజిల్లాలని కోరుకున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, కనకదుర్గమ్మ దేవాలయాలు మహిళ భక్త జనాలతో కిక్కిరిసిపోయాయి.

## పెరక, కొండారం గ్రామంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

శాలిగౌరారం మండలం, ఆగస్టు 21, ప్రజా జ్యోతి: నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరక, కొండారం గ్రామంలోని శ్రీ





ఆంజనేయ స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుద్దాల వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సర్పంచ్ నూక నాగలక్ష్మి–జానయ్య దంపతుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అమ్మవారికి అభిషేకం, అలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు చేసి, వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో భక్తులతో సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలకు పసుపు, కుంకుమతో పాటు వాయనాలు అందజేశారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు తప్పవు



**ఇందల్వాయి:** మండల కేంద్రంలోని ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఇందల్వాయి సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సుమలత సూచించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం నిబంధనలకు విరుద్ధమని, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో వాహనాలను సీజ్ చేసే చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు. వాహనదారులు పోలీసుల చర్యలకు భయపడి కాకుండా తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బి సుమలత విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "మీ ప్రాణం మీ బాధ్యత.. మిమ్మల్ని మీరే కాపాడుకోండి. ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించండి" అని ఎస్ఐ బి సుమలత ప్రజలకు సూచించారు.

## పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు పూర్తిచేయాలి

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)** నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్. తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్. నీటి పారుదల శాఖ ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పెసరకు తగ్గుతున్న ఆదరణ

● 'వర్షాభావం.. దిగుబడిపై తీవ్ర ప్రభావం

● ' కూలీల కొరతతో అన్నదాతలకు తప్పని ఇబ్బందులు

● ఈ ఏడాది మండల వ్యాప్తంగా 850 ఎకరాల్లోనే సాగు



**డోంగ్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** ఉమ్మ డి మద్నూర్ మండలంలో పెసర సాగు ఏటా తగ్గుతూ వస్తోంది. ఒకప్పుడు వేల ఎకరాల్లో సాగయ్యే ఈ పంట ప్రస్తుతం వందల ఎకరాలకే పరిమితమైంది. ఈ వా నాకాలంలో ముందస్తుగా వర్షాలు కురవడంతో రైతులు పెసర సాగు చేపట్టినప్పటికీ.. ఈ ఏడాది కేవలం 850 ఎకరాల్లోనే పంట సాగైన ట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతు న్నాయి. తక్కువ పెట్టుబడితో, 65 నుంచి 75 రోజుల్లో చేతికి వచ్చే వాణిజ్య పంట కావడం తో గతంలో రైతులు పెసర సాగుపై ఆసక్తి చూపేవారు. రోహిణి, మృగశిర, ఆరుద్ర కార్తె ల్లో విత్తనాలు వేస్తారు. అయితే వర్షాధారం గా సాగు చేయాల్సి రావడం, కలుపు సమస్య, తెగుళ్లు, పంట చేతికొచ్చే సమయం లో అధిక వర్షాలు, కూలీల కొరత వంటి సమ స్యలు రై తులను పెసర సాగుకు దూరం చేస్తున్నాయి.

**వందల ఎకరాలకు పరిమితం..**

ఒకప్పుడు ఉమ్మడి మద్నూర్ మండలంలో 5 వేల నుంచి 8 వేల ఎకరాల వరకు పెసర సాగయ్యేది. 2022లో 1,560 ఎకరాలు, పెద్ద శక్కర్గ గ్రామ శివారులో సాగుచేసిన పెసర పంట 2023 1,015, 2024 1,220, 2025 1,250 ఎకరాల్లో సాగు కాగా..ఈ ఏడాది 850 ఎకరాలకు పడిపోయింది. మండలంలో సాగునీటి వనరులు అంతగా లేకపోవడంతో రైతులు పూర్తిగా వర్షాధారంపైనే ఆధార పడాల్సి వస్తోంది. దీంతో వర్షాభావ పరిస్థి తులు, దిగుబడి తగ్గడం, పంట కోత సమ యంలో కూలీలు దొరక కపోవడం వంటి కార ణాలతో సాగు విస్తీర్ణం తగ్గుతోంది. గత సీజన్ లో పెసర క్వింటాలుకు గరిష్టంగా రూ.8,500, కనిష్ఠంగా రూ.6,500 వరకు ధర లభించింది. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. గతంలో కొందరు రైతులు కంది పంటలో అంతరపంటగా పెసరను సాగు చేసేవారు. అనుకూల పరిస్థితులు లేకపోవడంతో ప్రస్తుతం ఆ సాగు కూడా తగ్గుముఖం పట్టిందని ఉమ్మడి మద్నూర్ మండల రైతులు పేర్కొంటున్నారు.

## శిశు మందిర్‌లో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

● భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మాతృమూర్తులు



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్‌లో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొని శ్రీ వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. దీంతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది. ఈ సందర్భంగా మాతృమూర్తులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ వరలక్ష్మీ అమ్మవారిని ప్రార్థించారు. కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం, సకల సంపదలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీలత హాజరై వరలక్ష్మీ వ్రతం యొక్క విశిష్టత, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే సరిపోదని, చదువుతో పాటు మంచి సంస్కారం, విలువలు, నైతికతతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉ ందని తెలిపారు. విద్యార్థుల్లో మానవీయ విలువలు, సేవాభావం, క్రమశిక్షణ, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ ందన్నారు. ప్రతి వ్యక్తిలోనూ పరమాత్ముడు ఉన్నాడనే ఆధ్యాత్మిక భావనను ఆమె వివరించారు. మనిషి తన జీవితంలో సత్ప్రవర్తన, సేవా భావం, ధర్మబద్ధమైన ఆలోచనలను అలవర్చుకోవాలని సూచించారు. వరలక్ష్మీ వ్రతం కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, కుటుంబ సౌభాగ్యం, శ్రేయస్సు కోసం భక్తిశ్రద్ధలతో నిర్వహించే విశిష్టమైన పూజా కార్యక్రమమని తెలిపారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో విద్యార్థులకు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సామూహికంగా నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో మాతృమూర్తులు ఉత్సాహంగా పాల్గొని పూజలు చేయడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గీరెడ్డి రాజిరెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు ప్రతాప్ గౌడ్, ఎస్.ఎన్. చారి, నారా గౌడ్, నిత్యానందం, బాలరాజు గౌడ్, సురేందర్ రెడ్డి, గోపాలకృష్ణ, అనిల్ రెడ్డి, రాజేందర్ గౌడ్, పాఠశాల ప్రధానాచార్యులు నల్ల నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపాల్ నాగేష్, ఆచార్యులు, మాతృమూర్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మాతృమూర్తులు పరస్పరం శు భాకాంక్షలు తెలుపుకున్నారు.



## దెబ్బతిన్న ఇంటిని పరిశీలించిన తహసీల్దార్ అశోక్

● బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల అందజేత

● 2వ విడుదల ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ప్రతిపాదన



**కొండాపూర్ ప్రజాజ్యోతి** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఎర్రోళ్ల సుజాతకు చెందిన పెంకుటి ఇల్లు అకస్మాత్తుగా దెబ్బతింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అశోక్ వెంటనే స్పందించి బాధిత



కుటుంబాన్ని పరామర్శించారు. తహసీల్దార్ అశోక్ గ్రామ సర్పంచ్ జి. శ్రీనివాస్ గౌడ్, జీపీఓ సుమలతతో కలిసి దెబ్బతిన్న ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు నిత్యావసర వస్తువులను అందజేసి, కుటుంబానికి అండగా నిలిచారు. ఇల్లు దెబ్బతినడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి శాశ్వత పరిష్కారం కల్పించేలా 'ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం -- 2వ దశ' కింద నూతన గృహం మంజూరుకు ప్రతిపాదించడం జరిగింది. అనుకోని ఘటనతో ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువులు అందించడంతో పాటు, నూతన ఇంటి కోసం ప్రతిపాదన చేయడంపై గ్రామస్థులు తహసీల్దార్ అశోక్‌ను అభినందించారు.

## అధ్యక్ష పదవి ఇస్తే మండలం ఆగమవుతుంది

● కొండాపూర్ సర్పంచుల్లో సంచలన వ్యాఖ్యలు ● సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవిపై అసంతృప్తి

● మద్దతు కోసం హామీలిస్తున్నారంటూ ఆరోపణలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి వ్యవహారం కొండాపూర్ మండలంలో ఆసక్తికరంగా మారింది. అధ్యక్ష పదవికి ఓ వ్యక్తి పేరు తెరపైకి రావడంతో పలువురు గ్రామాల సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. తమకు మద్దతు ఇవ్వాలని సర్పంచులను బతిమిలాడడంతో పాటు, ఆర్థికంగా అండగా ఉంటానని దొంగ హామీలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కొందరు సర్పంచులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలను సంబంధిత వ్యక్తి ఖండించే అవకాశం ఉంది. సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచుల సమస్యలను సమన్వయం చేసే కీలక బాధ్యత అని, అందువల్ల అందరి ఆమోదంతో సమర్థుడైన వ్యక్తిని ఎంపిక చేయాలని పలువురు సర్పంచులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. సదరు వ్యక్తికి సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి ఇస్తే కొండాపూర్ మండలం ఆగమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అంటూ కొందరు సర్పంచులు తీవ్ర అసంతృప్తి





వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అయితే అధ్యక్ష పదవికి సంబంధించిన వ్యవహారంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. సర్పంచుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయంతో ఫోరం అధ్యక్షుడిని ఎంపిక చేస్తారా, లేక పోటీ కొనసాగుతుందా అనేది వేచి చూడాల్సి ఉంది.

### పాండురంగ మాహేలా కాలనీలో
## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన

● ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం

● మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



**జహీరాబాద్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని పాండు రంగ మహేల కాలనీలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మాణ వ్యయం రూ.143.00 లక్షల తో ఏర్పాటు చేయనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణ పను లకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, జహీరాబాద్ పట్టణంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లనుమంజూరు చేసినందుకు ముందుగా హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహాకి మరియు ఎంపీ సురేష్ శెట్కార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించేందుకు ఆరోగ్య కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. పాండురంగ మహేల కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్యసేవలు పొందేలా యూ పి హెచ్ సి ఉ పయోగపడుతుందని అన్నారు. ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉండటంతో పాటు ఆరోగ్య పరీక్షలు, సాధారణ అనారోగ్యా లకు వైద్య సలహాలు, అవసరమైన మందుల పంపిణీ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధించిన సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పేదలు,వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ప్రయోజనకరంగా ఉ ంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, పారి శుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయా లతో పాటు ఆరోగ్య సేవల అభివృద్ధికి కూడా మున్సిపాలిటీ ప్రాధాన్యత ఇస్తుందని చైర్మన్ తెలిపారు. పట్టణ అభివృద్ధి అనేది కేవలం మౌలిక వసతుల కల్పనతో పూర్తి కాదని ప్రజల ఆరోగ్యం పరిశుభ్రమైన వాతావరణం మెరుగైన జీవన ప్రమాణాలు కూడా అభివృద్ధి లో భాగమేనని పేర్కొన్నారు. అధికారులు మాట్లాడుతూ యు పి హెచ్ సి నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని ముందస్తు వైద్య పరీక్షలకు ప్రాధాన్యతఇవ్వాలని సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్, డిప్యూటీ డిఎంహెచ్వో, వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, డీఈ మహేష్, ఏఈ వెంకటేష్ కౌన్సిలర్లు జహంగీర్, సోనియమ్మ యిర్మియ, మున్సిపల్ అధికారు లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికనాయ కులు, కాలనీప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వైద్య సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతిస్తున్న మున్సిపల్ చైర్మన్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

### క్రికెట్ టోర్నమెంట్‌ను
### ప్రారంభించిన ప్రముఖ న్యూరో డాక్టర్ కృష్ణ మూర్తి









**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :** తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రముఖ న్యూరో డాక్టర్ కృష్ణ మూర్తి ప్రారంభించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోనీ ఎం. యస్. క్రికెట్ అకాడమీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన టోర్నమెంట్ మొదటి మ్యాచ్ తేజ కాలేజీ ఎ లా కాలేజీ టాస్ వేసి డాక్టర్ కృష్ణ మూర్తి ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చదువు, క్రిడా రంగంలో అద్భుత విజయలు సాధించి జిల్లా అన్నారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు ఎక్కువ సమయం గడపకుండా మైదానంలో సమయం కేటాయించాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ, కార్యదర్శి చింతల సాయి కుమార్, ఎల్ వేణు గోపాల్ , ప్రభాకర్ గౌడ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడాలి

● జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

● బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకుడు మొకిల్ల శ్రీకాంత్ రెడ్డి



**సిద్దిపేట రూరల్, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో 97ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకుడు మొకిల్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ఏడు దశాబ్దాల ఘన చరిత్ర ఉందన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలిపారు. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సుమారు 95 శాతం మంది నిరుపేద విద్యార్థులు నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన డిప్లొమా స్థాయి సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను తెలంగాణ విద్యా చట్టం పరిధి నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చట్టం పరిధిలోకి తీసుకురావడం వల్ల నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని శ్రీకాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు అభిప్రాయ సేకరణ లేకుండా, స్పష్టమైన విధివిధానాలను వెల్లడించకుండా నిర్ణయం తీసుకోవడం వల్ల ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో భవిష్యత్తుపై అయోమయం నెలకొందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు బీఆర్ఎస్వీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏ ఐ సిటీ ఈ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే బోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యథావిధిగా కొనసాగించేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లను యథావిధిగా కొనసాగించే వరకు విద్యార్థుల తరపున బీఆర్ఎస్వీ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా విద్యార్థి విభాగం నాయకులు పిట్ల రాకేష్, మండల నాయకులు రేణుకుంట వెంకటేష్, దేశపాండే విక్రమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలి.. లేబర్ కోడులు రద్దు చేయాలి..

● సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య



**గజ్వేల్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్‌లోని సీఐటీయూ కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ ఆఫీస్ బేరర్స్ సమావేశం డివిజన్ అధ్యక్షుడు దప్పు పరశురాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. మానిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరలకు విక్రయిస్తూ ప్రభుత్వ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ విద్యుత్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా విద్యుత్ ప్రైవేటీకరణకు కేంద్రం చర్యలు చేపడుతోందని అన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ సబ్సిడీలను తగ్గించడం లేదా రద్దు చేయడం వల్ల సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ జరిగితే విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు, మీటర్ రీడర్లు తదితరుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల ప్రజలకు కలిగే నష్టాలు, భవిష్యత్‌లో పడే భారాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్మిక సంఘాలను బలహీనపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడులను తీసుకొచ్చిందని విమర్శించారు. ఉద్యోగ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం లేబర్ కోడుల రద్దు వరకు పోరాటం కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కొనసాగడం వల్ల ప్రజలకు వివిధ రకాల సబ్సిడీలు, సౌకర్యాలు అందుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, ఆర్టిజన్లను విద్యుత్ సంస్థల్లోకి కన్వర్షన్ చేయాలని, సబ్‌స్టేషన్ల పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని, తగిన భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచాలని, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ం+ టీజీ ఎస్ పిడిసిఎల్ కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామగౌని రవికుమార్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలుపుల యాదగిరి యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు వై. రాజేందర్ రెడ్డి, కుంట కిషన్, ఎం.డి. నజీర్, డివిజన్ జాయింట్ సెక్రెటరీ ఏ. చంద్రం యాదవ్, ఆరేపల్లి రమేష్ గౌడ్, ఎం. ప్రవీణ్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి. రాజు, వి. సతీష్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోస్టుల అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

● జిల్లా సంక్షేమ అధికారి శారద



**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, గిరిజన ప్రాంత అంగన్వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం గురువారం, శుక్రవారం గజ్వేల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, ఐఓసీ సీ-బ్లాక్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా సంక్షేమ అధికారి శారద గజ్వేల్ ఐసీడీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇతర సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించారు. అలాగే ఒక సెట్ జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్టేషన్ చేయించి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి, గజ్వేల్ ప్రాజెక్టు సీడీపీఓ సరిత, సూపర్వైజర్లు భవానీ, సౌజన్య, అమ్తుల్, రజిత, జూనియర్ అసిస్టెంట్ కవిత, బ్లాక్ కో-ఆర్డినేటర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణను వేగవంతం చేయాలి

● కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్





**సిద్దిపేట రూరల్, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి ):** నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేలా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస ప్రక్రియలను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులను సకాలంలో పూర్తి చేయడానికి పెండింగ్ భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం 2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. కొత్త ఆయకట్టు సృష్టికి వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల పురోగతికి ఆటంకం కలగకుండా భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# కొమురవెల్లిలో నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

● గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 11 గంటలకు కార్యక్రమం

**కొమురవెల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):-** కొమురవెల్లి గ్రామ ప్రజలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 22వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేయనున్నారు. గ్రామ ప్రజలు హాజరై తమ రేషన్ కార్డులను స్వీకరించాల్సిందిగా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు. కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

● 1 వ వార్డులో ఫ్రైడే- డ్రైడే

● సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● తమ ఇండ్ల ముందు చిత్తాచెదారన్ని ఉంచకూడదు

● మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్







**దుబ్బాక ప్రతినిధి, ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి)** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఏ.మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక 1 వ వార్డులో నిర్వహించిన ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వార్డుల్లో మురుగు కాలువలను, పిచ్చి మొక్కలతో నిండిన ఖాళీ స్థలాలను, అపరిశుభ్రంగా ఉన్న నీటి ట్యాంకును పరిశీలించి, రసాయనాలను పిచికారి చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇళ్లల్లో నిల్వ ఉంచిన నీటిని పారిశుద్ధ్య సిబ్బందితో తొలగింప చేసి, ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న పరిసరాల్లో నిల్వ నీరు ఉండడం వల్ల వాటిపై దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా వ్యాధులు, అపరిశుభ్ర పరిసరాలతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రధానంగా ఇంటి చుట్టూ నీటి తొట్టిల్లో, పాత టైర్లు, కుండలు, డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మురుగు కాలువల్లో, ఖాళీ ఇళ్ల స్థలాల్లో దోమల నియంత్రణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు, రసాయనాల పిచికారి, ఫాగింగ్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తరుగుతున్న భూగర్భ వనరులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వాన నీటిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది రాజశేఖర్, దిలీప్, అనిల్, మెప్మా, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ములుగు, ఆగస్టు21(ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం ములుగు స్టేజీ వద్ద చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి ములుగు పోలీసుల అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ములుగు గ్రామానికి చెందిన చీలసాగర్ రవి (40) సం,లు వ్యక్తిగత పని నిమిత్తం గ్రామం నుండి నర్సంపల్లి రోడ్డు వైపు వెళుతూ రాజీవ్ రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుండి సిద్దిపేట పైకి వెళ్తున్న లారీ అతివేగంగా జాగ్రత్తగా వచ్చి రవిని ఢీకొనడంతో తీవ్ర రోడ్డుపై పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొందరు గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే రవి మృతి చెందాడని తెలిపారు. మృతుడు రవికి భాగ్యలక్ష్మి, కుమారుడు మహేష్, కుమార్తె అనూషలు ఉన్నారు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు ఎస్సై తెలిపారు.

# ఘనంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

● తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం: ఎన్‌సి రాజమౌళి



**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలను ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి రాజమౌళి, గాడిపల్లి భాస్కర్ హాజరై వారు మాట్లాడుతూ.. తలకొక్కుల లక్ష్మణ్ తన కుటుంబం పేరుతో నిర్వహిస్తున్న తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అనంతరం లక్ష్మణ్ కుమారులు దుర్గాప్రసాద్, మధుసూదన్ మాట్లాడుతూ.. తమ తండ్రి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు తలకొక్కుల లక్ష్మణ్‌ను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దేవదాస్, మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారాం, గాడిపల్లి శ్రీనివాస్, కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి రాజు, యువజన అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవు, పద్మశాలి సంఘం కోశాధికారి దేవసాని హనుమందాస్ తదితరులు ఉన్నారు.

# మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

● ఆగస్టు 23న వరంగల్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం.. పచ్చిమడ్ల స్వామి గౌడ్



**కొమురవెల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):-** గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మోకుదెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్ పిలుపునిచ్చారు. ఆగస్టు 23న ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్‌లో గల వరంగల్ హౌస్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సంఘ నిర్మాణం బలోపేతం, రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు, రాష్ట్ర నాయకులను జిల్లాల ఇన్‌చార్జిలుగా నియమించడం, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు పచ్చిమడ్ల స్వామి గౌడ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోకుదెబ్బ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తిమ్మాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు



**జగదేవపూర్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):** ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాలు అందాలని సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు అన్నారు. జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో పలువురు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీపీఓ మఠం శివకుమార్, ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, వార్డు సభ్యులు కొంతం రాంచంద్రం, వీరబత్తిని నవనీత్ కుమార్, విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు, రేషన్ డీలర్ దేవసాని బలరాం, బోండ్ల కనకయ్య, గూండ్రు స్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణాలతో భూగర్భ జలాల పరిరక్షణ సాధ్యం..

**అవసరమైన చోట్ల ఇంకుడు గుంతలు నిర్మించాలని అధికారులకు చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ సూచన**




**పరిగి, ఆగష్టు 21 (ప్రజాజ్యోతి):** వర్షపు నీటిని వృధా కాకుండా భూగర్భంలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాల స్థాయిని పెంచవచ్చని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంత నమూనాను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీరు భూగర్భంలోకి చేరి నీటి వనరులు సంరక్షించబడతాయని, భవిష్యత్తులో నీటి సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి తగ్గుతుందని తెలిపారు.

ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా వివరించి అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, డీఈ సాయికుమార్, మహేందర్, కౌన్సిలర్లు యూసుఫ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ఇసుక వేలం

**ఇసుక వేలాన్ని రూ.1.03,000 కైవసం చేసుకున్న ఎం.శ్రీనివాస్**





**బషీరాబాద్, ఆగష్టు 21, ప్రజా జ్యోతి:** ఎలాంటి అనుమతులు లేకుండా తరలించిన ఇసుకను శుక్రవారం బషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహించారు. తహశీల్దార్ షాహిదా బేగం ఆధ్వర్యంలో ఆర్ఐ నాగార్జున రెడ్డి ఇసుక వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో కొర్విచెడ్ సర్పంచ్ నవీన్ రెడ్డి, ఎక్మాయి మోహన్, బషీరాబాద్‌కు చెందిన జమీర్, తాండూర్ అయ్యప్పనగర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జమీర్ రూ.50 వేలతో వేలంపాటను ప్రారంభించగా, పాల్గొన్న వారు పోటాపోటీగా ధరను పెంచారు. చివరకు నవీన్ రెడ్డి, శ్రీనివాస్ మధ్య పోటాపోటీగా ధర పెరగగానవీన్ రెడ్డి ఒక లక్ష 2000 వేలు రూపాయల దగ్గర డ్రాప్ అవ్వడం జరిగింది, చివరగా తాండూర్ అయ్యప్పనగర్‌కు చెందిన ఎం.శ్రీనివాస్ రూ. 1,03,000కు ఇసుక వేలాన్ని కైవసం చేసుకున్నారు.వేలంలో ఇసుకను దక్కించుకున్న ఎం.శ్రీనివాస్ రూ. 1,03,000కు సంబంధించిన డీడీని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆర్ఐ నాగార్జున రెడ్డి సూచించారు.

## కొనగట్టులో వరలక్ష్మీ వ్రతాలు


**భక్తిశ్రద్ధలతో పూజలు.. మహిళల సందడి**





**చేవెళ్ల, ఆగష్టు 21 (ప్రజా జ్యోతి):** వరలక్ష్మీ పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్లలోని కొనగట్టు శివాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. వరలక్ష్మీదేవి కటాక్షంతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. మహిళా భక్తుల రాకతో కొనగట్టు శివాలయ ప్రాంగణం భక్తి సందడితో కళకళలాడింది.

## దూలపల్లిలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్.. వాహనదారులకు ఇబ్బందులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 21(ప్రజా జ్యోతి) :** దూలపల్లి ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనాలు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని వాహనదారులు చెబుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల కూడళ్ల వద్ద గందరగోళం నెలకొని, ప్రమాదాల ముప్పు కూడా పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దూలపల్లి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వెంటనే మరమ్మతులు చేసి, సిగ్నల్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. పనిచేయని సిగ్నల్స్ కారణంగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటం సాధారణ సమస్యగా మారుతున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పడుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాల అధికారిక నిర్వహణకు స్వాగతం

**జీఓ నెం.15 అమలు చేసి ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలి : ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్**



**పరిగి, ఆగష్టు 21 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం సామాజిక విప్లవకారుడు, పేదల పెన్నిధి పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ స్వాగతించారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 22న, వర్ధంతిని డిసెంబర్ 10న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ నిర్ణయం తీసుకోవడంలో కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓ నెం.15ను అమలు చేసి, ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ వర్గంలోకి మారుస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ సోదరులు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.


## ఇందిరమ్మ ఇళ్ల కోసం పూరిగుడిసెల పరిశీలన

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి ఎం.చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగష్టు 21 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల కోసం గుడిసెల పరిశీలన పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం చౌడాపూర్ మండలంలోని పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించే లక్ష్యంతో గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని మొగులపల్లి గ్రామంలో పూరిగుడిసెలను సందర్శించి,నిరుపేద కుటుంబాల పరిస్థితులను పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎం.చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని కన్మన్‌కల్వా, కొత్తపల్లి, మల్కాపూర్, నిర్సబ్ తండా, వీరాపూర్, చౌడాపూర్, మందిపాల్ తదితర గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలను, పూరిగుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి,శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ,చాకల్‌పల్లి సర్పంచ్ చెన్నయ్య,చిన్నమేగ్య తండా సర్పంచ్ పద్మా కోట్యా,చాకల్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్, బొక్కా చెన్నయ్య, చౌడాపూర్ మండల ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మొగులయ్య,రవి, మొగులయ్య, రాములు, సత్యం, శ్రీనివాసులు, శేరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం





- కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్
- కొత్తూర్ తండాలో (02) ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన
- మున్సిపల్ కమిషనర్ సాహితి
- ఇంటి ఆడపడుచుకు సారె అందజేసిన జాండగూడెం సుదర్శన్ గౌడ్

**కొత్తూర్ ఆగష్టు 21 (ప్రజా జ్యోతి) :** ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలో నూతనంగా నిర్మించిన 02 ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సాహితి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ తర్య నాయక్,మాజీ సర్పంచ్ జగన్,కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్,గోవిందు నాయక్, చిలకమర్రి నరసింహ, యువ నాయకుడు నవీన్ చారి,అంజి నాయక్,హసన్, తుప్పర బాలరాజు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాటం చేస్తా

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో
- స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



**కొత్తూరు ఆగష్టు 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా,కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఏకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీ కి బదలాయిస్తూ జీవో ఆర్టీ నెంబర్ 641ని తీసుకువచ్చిందని,ఈ జీవో రద్దు కోసం చట్టసభల్లో ప్రజల పక్షానా పోరాటం చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (రాణిపూ జీూజ) నాయకులు స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ...

సిద్దాపూర్ గ్రామం పచ్చని పంట పొలాలతో కళకళలాడుతూ ఉంటుందనీ, ఈ ప్రాంతం కూరగాయల ఉత్పత్తికి ప్రసిద్ధి. జిల్లాలో ఎక్కడా లేని పశు సంపద ఈ ప్రాంతం యొక్క సొత్తు, ఇక్కడి ప్రజానీకం వ్యవసాయం మరియు పాడి సంపద మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో అమెజాన్, నాట్కో, ఎమ్ఎసెన్, మైక్రోసాఫ్ట్, పోకర్న లాంటి పేరెన్నిక గల భారీ పరిశ్రమలు ఉన్నాయి. ముస్లింలు మరియు హిందువులు పవిత్రంగా భావించే జహంగీర్ పీర్ దర్గా

అలానే అనేక ప్రాచీన దేవాలయాల పవిత్రతకు ఈ డంపింగ్ యార్డు వలన భంగం వాటిల్లుతుందనీ అన్నారు. సిద్దాపూర్ తో పాటు సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానం పై ప్రభావం చూపే ఈ డంపు యార్డును రద్దు చేయాలని, జీవో ఆర్టీ నెంబర్ 641 ను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం పై ప్రజల పక్షాన చట్ట సభల్లో పోరాటం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లపుడూ ప్రజలా పక్షాన నిలబడతా అని, సిద్దాపూర్ లో డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రస్తుతం జరుగుతున్న పోరాటం సరిపోదని, పోరాటాన్ని ఉధృతం చేయాలని జేఏసీ నాయకులను కోరారు.జేఏసీ ఎలాంటి పోరాట కార్యక్రమాలు నిర్వహించినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ప్రజలు స్వేచ్ఛందంగా పోరాటంలోకి వచ్చేవిధంగా జేఏసీ కృషి చేయాలని,రాజకీయాలకు అతీతంగా యువతను ఈ ఉద్యమంలోకి వచ్చేవిధంగా అవగాహన కల్పించాలని, రాష్ట్రంలో రాజకీయ భవిషత్ యువతదే అన్నారు.జేఏసీ కోరిన విధంగా చట్ట సభలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (రాణిపూ జీూజ) చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్,కో ఆర్డినేటర్ తిరుమలయ్య,కో చైర్మన్లు బోధనం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, ఈశ్వర్ నాయక్, భూక్యా రజిత కో కన్వీనర్లు రవీంద్రనాథ్, అర్జునప్ప, శ్రీకాంత్, ఆకాష్ నాయక్, మహేష్, సలహాదారులు అబ్దుల్ రబ్ జామి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, మహేష్, రవి, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కార్యకలాపాలను బలోపేతం చేస్తాం

**ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిష్ బంకర్**

హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) : తెలంగాణలో వ్యాపార విస్తరణకు గణనీయమైన అవకాశాలున్నాయని ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిష్ బంకర్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టర్మ్ ప్లాన్(రిటైల్ ప్రొటెక్షన్) వ్యాపారంలో 60.7 శాతం వార్షిక వృద్ధి సాధించినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ 206 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 6,56,032 మందికి కవరేజీ అందించగా, నిర్వహణలోని ఆస్తులు రూ.11,708 కోట్లు, సమ్ అష్యూర్డ్ రూ.1,52,016 కోట్లుగా నమోదైనట్లు చెప్పారు. గత ఏడేళ్లలో తెలంగాణలో రూ.4,060 కోట్ల ప్రయోజనాలను, రూ.1,192 కోట్ల డెత్ క్లెయిమ్‌లను చెల్లించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కంపెనీకి 11 సొంత బ్రాంచీలు, 3,934 పార్ట్‌నర్ బ్రాంచీలు, 3,372 స్పెసిఫైడ్ పర్సన్స్, 6,172 అడ్వైజర్లు ఉన్నారు. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 99.3 శాతం క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో సాధించగా, విచారణ అవసరం లేని వ్యక్తిగత క్లెయిమ్‌లను సగటున ఒక రోజులో పరిష్కరించినట్లు తెలిపారు. కస్టమర్ సేవల్లో ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, డిజిటలైజేషన్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐసీఐసీఐ ప్రూ పార్టనర్ స్టాక్, ఐ.పి.ఆర్.యు ఎడ్జ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఏజెంట్లు, భాగస్వాములకు సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కంపెనీ పేరును ఐసీఐసీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గా మార్చేందుకు డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. బ్రాంచీల విస్తరణ, అడ్వైజర్ల నియామకం, కస్టమర్ అవగాహన కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.


## జీవన్గి గ్రామంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**మహిళలు ప్రత్యేక పూజలు**



**బషీరాబాద్, ఆగష్టు 21, ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో పట్లోళ్ల అనిత శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ మాసపు పవిత్రతకు మరింత శోభను చేకూర్చే వరలక్ష్మి వ్రత పర్వదినం మహిళలు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అమ్మవారు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అమ్మవారి అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని గ్రామ ప్రజలను చల్లంగా చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## 'రాఖీ ఎక్స్‌ప్రెస్' పేరుతో డిహెచ్ఎల్ రాయితీలు



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ 'రాఖీ ఎక్స్‌ప్రెస్' పేరుతో భారత్ నుంచి అంతర్జాతీయ షిప్‌మెంట్లపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపు అందిస్తున్నట్లు డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ భారతదేశ వైస్ ప్రెసిడెంట్ (కమర్షియల్) సందీప్ జునేజా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆఫర్ ఆగస్టు 28 వరకు డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ భారతదేశ వైస్ ప్రెసిడెంట్(కమర్షియల్) సందీప్ జునేజా రాఖీ–50 ప్రోమో కోడ్‌తో వర్తిస్తుందని తెలిపారు. డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ భారతదేశ వైస్ ప్రెసిడెంట్ (కమర్షియల్) సందీప్ జునేజా ఎక్స్ ప్రెస్, బ్లూ డార్ట్ రిటైల్ సర్వీస్ పాయింట్లు, మై డిహెచ్ఎల్ ప్లస్ లేదా కస్టమర్ సర్వీస్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ : 9833163620, 9007264050లో సంప్రదించాలని అన్నారు.

## వీకే కొరియన్ డెర్మా క్లినిక్‌లో స్కిన్, హెయిర్ కేర్ సేవలు



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** వీకే కొరియన్ డెర్మా క్లినిక్ హైదరాబాద్ అథెంటిక్ కొరియన్ స్కిన్, హెయిర్ కేర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు క్లినిక్ ఫౌండర్ కార్తీక్ పుత్తా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కొరియన్ టెక్నాలజీ, నిపుణులైన చర్మ వైద్యుల పర్యవేక్షణలో వ్యక్తిగత చికిత్సలను అందిస్తున్నట్లు తెలిపారు. పిగ్మెంటేషన్, మెలాస్మా, మొటిమలు, మచ్చలు, హెయిర్ ఫాల్, చుండ్రు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ తదితర సమస్యలకు సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. హైదరాబాద్ కేంద్రానికి డాక్టర్ ప్రణయ్ రెడ్డి, బెంగళూరు సెంటర్‌కు డాక్టర్ అపూర్వ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు.

## కేర్‌లో అరుదైన కిడ్నీ మార్పిడి విజయవంతం



**హైదరాబాద్, ఆగస్ట్ 21 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీలో 60 ఏళ్ల ఉపాధ్యాయుడికి భార్య కిడ్నీ దానం చేయగా, రక్త గ్రూపులు సరిపోకపోయినా విజయవంతంగా ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్ నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ సీఓఓ డాక్టర్ ప్రమోద్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోగికి గత రెండేళ్లుగా డయాలసిస్, మధుమేహం, హైబీపీ సమస్యలు ఉన్నాయని తెలిపారు. వైద్య బృందం డాక్టర్ బి.ఆర్.జి.అరవింద్ రెడ్డి, డాక్టర్ సుశాంత్ కులకర్ణి, డాక్టర్ జె.అల్ రంగనాథ్ ఆధ్వర్యంలో ప్లాస్మాఫెరిసిస్, ఇమ్యూనోసప్రెసివ్ చికిత్సతో మార్పిడి చేసినట్లు చెప్పారు. ఇది క్లిష్టమైన కేసు అయినప్పటికీ విజయవంతమైందని తెలిపారు. భార్య దానం చేసిన కిడ్నీతో రోగికి కొత్త జీవితం లభించిందని తెలిపారు.

## వయోవృద్ధుల హక్కులకు చట్టమే రక్షణ

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 21( ప్రజాజ్యోతి ):
యోవృద్ధుల హక్కులకు చట్టాలే అండగా నిలిచి రక్షణ కల్పిస్తాయని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు చిట్టి చంద్రప్రకాష్‌రెడ్డి, పెరుక రంగయ్య అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రణామ్ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, వయోవృద్ధుల



నిర్వహణ, సంక్షేమ చట్టం–2007, నిబంధనలు–2011లోని ముఖ్యాంశాలను వివరించారు. వయోవృద్ధుల సంరక్షణ, పోషణ బాధ్యత, హక్కుల పరిరక్షణ, నిర్లక్ష్యం లేదా వేధింపులకు గురైనప్పుడు అందుబాటులో ఉన్న చట్టపరమైన పరిష్కారాలపై అవగాహన కల్పించారు. అర్హులైన వయోవృద్ధులకు ఉచిత న్యాయ సలహా, న్యాయ సహాయం, న్యాయవాది సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వివాదాలను సత్వరంగా, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ సమర్థవంత మైన వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కుటుంబ, ఆస్తి, పోషణ, పెన్షన్ తదితర సమస్యలను ఎదుర్కొన్నప్పుడు మౌనంగా ఉండకుండా న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రణామ్ సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ గౌరవ అధ్యక్షుడు ఉచ్చిడి మోహన్‌రెడ్డి, కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, కోశాధికారి చింతల సత్యనారాయణ, లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎలుగు తన్మయి, ఎస్. భావన, విశ్రాంత రెవెన్యూ అధికారి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తి దేవాలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21( ప్రజాజ్యోతి ):
చైతన్యపురిలోని శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువైన శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రత వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.





శ్రావణ శుక్రవారం సందర్భంగా జరిగిన ఈ వేడుకలకు వేలాది మంది మహిళా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ఉదయం 7:30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు నిర్వహించి మహా హారతి ఇచ్చారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రధాన వేడుకగా వరలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు.శ్రీ మహాశక్తి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు కొంగు బంగారంగా భావిస్తారు. వరలక్ష్మి వ్రత పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటే సకల సంపదలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసం. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సందడితో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

కరీంనగర్ టౌన్, ఆగస్టు 21( ప్రజాజ్యోతి ):
అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థి నాగ విఘ్నేష్ జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్‌లో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో



పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వివిధ క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ప్రతిభను పెంపొందించుకోవడంతో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు.ఇటీవల కరీంనగర్ జిల్లా శివారులోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అంతర్ జిల్లా స్థాయి రాకెట్‌బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి నాగ విఘ్నేష్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. త్వరలో తమిళనాడులో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో అతడు పాల్గొననున్నాడని పేర్కొన్నారు.రాకెట్‌బాల్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న వేగవంతమైన ఇండోర్ క్రీడ అని, నాలుగు గోడల కోర్టులో నిర్వహించే ఈ క్రీడలో సర్వ్, రిటర్న్ షాట్, ప్లేస్‌మెంట్ వంటి నైపుణ్యాలు కీలకమని నరేందర్ రెడ్డి వివరించారు. అమెరికాలో ఈ క్రీడకు మంచి ఆదరణ ఉందని, ఇతర దేశాల్లోనూ క్రమంగా ప్రాచుర్యం పొందుతోందన్నారు.విద్యాసంస్థల్లో విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహిస్తూ అవసరమైన వనరులు, శిక్షణ అందిస్తామని తెలిపారు. వివిధ స్థాయిల్లో జరిగే పోటీల్లో విద్యార్థులు ప్రాతినిధ్యం వహించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నాగ విఘ్నేష్‌ను అభినందించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు

**రూ.2,400 కోట్లు కేటాయించి..**
**రూ.2,050 కోట్లు విడుదల చేశాం**
**విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయొద్దు**
**12 ఏళ్ల బీజేపీ పాలనలో 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?**
**రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 21 (ప్రజాజ్యోతి ):
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని ఆయన విమర్శించారు.కరీంనగర్‌లోని తన నివాసంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్ తదితరులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడారు.
పేద, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును మార్చేందుకు విద్యే ప్రధాన మార్గమని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.2,400 కోట్లు కేటాయించి, అందులో రూ.2,050 కోట్లను విడుదల చేసిందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించిన



ఆయన, రైతుబంధు తరహాలో విద్యార్థుల ఖాతాల్లోకే నేరుగా నిధులు జమ చేసే విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందన్నారు. ఈ విధానం విద్యార్థుల భవిష్యత్తుకు రక్షణ కల్పించే నిర్ణయమని పేర్కొన్నారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్న పరిస్థితిని ప్రభుత్వం గుర్తించిందని, పరీక్షలు పూర్తయిన వెంటనే బకాయిలు ఉన్నప్పటికీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. బీజేపీ నేతలు విమర్శలు చేయడానికి ముందు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎక్కడ అమలవుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ అందించి అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీరామ్ చక్రవర్తి తెలిపారు. ఎన్‌టీఏ వైఫల్యాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు.కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రానికి వస్తున్న నిధులు, సెంట్రల్ జీఎస్టీ ద్వారా సమకూరుతున్న నిధుల విషయంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అమృత్ పథకం కింద నిధుల వరద తెస్తామని చెప్పిన కేంద్ర మంత్రి ఇప్పటివరకు ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత పథకాలకు పేర్లు మార్చి స్మార్ట్ సిటీ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు.కరీంనగర్ ఆర్‌ఓబీ నిర్మాణం ఏడాది గడిచినా పూర్తికాకపోవడంతో రోగులు, అంబులెన్స్‌లు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర నిధులపై ఆరోపణలు చేసుకోవడం మానేసి ఆర్‌ఓబీ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పీఎం ఆవాస్ యోజనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను స్పష్టం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు ఎండీ తాజ్, వెన్నం రజిత రెడ్డి, మాదాసు శ్రీనివాస్, చింతల్ కిషన్, కూడలి శ్రీధర్, అబ్దుల్ రెహమాన్, అమీర్, కుంభాల రాజు కుమార్, సామ్రాట్, బొమ్మరాతి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం ఉధృతం చేయాలి

మెట్ పల్లి, ఆగస్టు 21,ప్రజా జ్యోతి:
కార్మిక వ్యతిరేక విధానాలు, చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు పిలుపునిచ్చారు. కోరుట్ల పట్టణంలోని సీ. ప్రభాకర్ భవన్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా మహాసభలు జిల్లా ఇన్‌చార్జి టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. మహాసభల్లో 33 మంది సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఏశమేని గణేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ముక్రం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెన్న మహేష్, గౌరవ అధ్యక్షుడిగా సుతారి రాములు, కోశాధికారిగా ఎం. సాయి ఈశ్వరి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉపాధి భద్రత కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు






లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను బలహీనపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కార్మికులకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గుతున్నాయని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు, టీఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మారంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

కోరుట్ల రూరల్, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):
ధర్మారం గ్రామంలో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి



అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన వారందరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తాజా మాజీ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాపురెడ్డి, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తాన్, జీపీఓ రాణి, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాట్నపల్లిలో ఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠా మహోత్సవాలు

సుల్తానాబాద్, ఆగస్టు 21(ప్రజాజ్యోతి):
మండలంలోని కాట్నపల్లి గ్రామంలో భక్త ఆంజనేయస్వామి దేవస్థానం పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఉదయం ప్రాతఃకాల పూజల అనంతరం యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, ప్రతిష్ఠాంగ హవనాలు, మహాపూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహ





నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో తొలిరోజు గణపతి పూజ, స్వస్తి పుణ్యావచనం, గోవు పూజ, రక్షాబంధనం, అఖండ దీప స్థాపన, గణపతి హోమం, రుద్రమన్యు సూక్త హోమాలు నిర్వహించారు. సాయంత్రం జలాధివాసం, ప్రదోష పూజ, హారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు.శనివారం ప్రాతఃకాల పూజలు, సామూహిక కుంకుమార్చనలు, మూలమంత్ర హవనాలు, ధ్యానాధివాసం, పుష్ప–ఫల శయ్యాధివాసాలు నిర్వహించనున్నారు. ఆదివారం మహోత్సవాల్లో ప్రధాన ఘట్టంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారనుంది.అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ భాస్కర్‌రెడ్డి . గ్రామ సర్పంచ్ ఓగులపూజ రాజేందర్, పాలకవర్గం, గ్రామ నాయకులు ఆనందరావు, మనోజ్‌గౌడ్, రాజమల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. మహోత్సవాలను పురస్కరించుకుని కాట్నపల్లిలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.




## వేములవాడ రూరల్ ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ..

వేములవాడ, ఆగస్టు,21, ప్రజాజ్యోతి:
కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వేములవాడ రూరల్ కి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేములవాడ రూరల్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణ, రౌడీ ల పై నిఘా, ట్రబుల్ మంగర్స్ ల పై నిఘా, గంజాయి పై ప్రత్యేక టీమ్ తో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయటం జరుగుతుంది అని , ఫిర్యాదు లపై సత్వర చర్యలు తీసుకోవటం జరిగింది అని, అసంఘిక కార్యకలాపాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని, చట్ట పరిధి దాటకుండా ఉండాలి అని ప్రజలకు సూచించారు.

## కళాకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది

ముస్తాబాద్, ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):
తెలంగాణలోని పేద, వృద్ధ కళాకారుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తీగల రాజేశం గౌడ్, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య, తెలంగాణ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కళాకారుల జీవితాల్లో ఎలాంటి మార్పు



కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, వృద్ధ కళాకారులకు నెలవారీ పెన్షన్, ఉచిత బస్ పాసులు, ఉచిత వైద్య సదుపాయం, హెల్త్ కార్డులు అందించడంతో పాటు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కొంతమంది వేద కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కళాకారుల సంక్షేమానికి కొన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, రాష్ట్రంలోని పేద కళాకారులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశించి ప్రజలు ఆ పార్టీకి అధికారం అప్పగించారని, అయితే ప్రస్తుతం కళాకారుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కళాకారులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుధాగోని రాజమల్లు గౌడ్, బోయినిపల్లి మండల అధ్యక్షులు బండి రవీందర్ పంతులు, ముస్తాబాద్ గౌరవ అధ్యక్షులు బొప్పనారాయణ, ఉపాధ్యక్షులు రేపాక బాలరాజు, గీసా శంకర్, కాసారం నారాయణ, ప్రధాన కార్యదర్శి గున్నాల గణేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఎండి సయుద్దీన్, ప్రచార కార్యదర్శి జంగిటి ఎల్లయ్య, కోశాధికారి కనిమేని పెంటారెడ్డితో పాటు కళాకారులు విష్ణు, భూమలింగం, మల్లయ్య, నరసయ్య, అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడల జీవనోపాధికి ‘ఈత’ బాట

ఎండపల్లి, ఆగస్ట్ 21,ప్రజా జ్యోతి:
గౌడ కులస్థుల జీవనోపాధికి మరింత భరోసా కల్పించే దిశగా మండలంలోని గుల్లకోటలో ఈత మొక్కల పెంపకానికి సుమారుగా 2 వేల ఈత మొక్కలను



శుక్రవారం గౌడ సంఘానికి చెందిన భూమిలో ఉపాధి హామీ కూలీలతో నాటించాలనే లక్ష్యంతో గ్రామంలో శ్రీకారం చుట్టారు ,ఈ సందర్భంగా గ్రామ సర్పంచి గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈత చెట్ల పెంపకంతో గౌడ కులస్థులకు భవిష్యత్తులో అదనపు ఆదాయం సమకూరుతుందని,ఈత మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి గౌడ సంఘానికి ఆర్థికంగా అండగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సహాయకులు పొన్నం రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు గొల్లపెల్లి సత్యం, గౌడ కులస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందుతుడికి 04 సంవత్సరాల జైలు శిక్ష, 2వేలు జరిమానా

గంభీరావుపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):
గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగ ప్రవర్తించిన (పోక్సో) కేసులో నిందుతుడికి 04 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/–రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.
గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక పాఠశాల ప్రాంగణంలో గోడా ధూకి బాలికలతో ఏగదండి రాజేందర్ అనే వ్యక్తి అసభ్యకరంగ ప్రవర్తించగా , పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు మెరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అప్పటి గంభీరావుపేట ఎస్.ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించడాం జరిగింది.అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ లు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 10మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్సీ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు,సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన అగదండి రాజేందర్ కు 04 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000/–జరిమాన విధించారు.ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి ఎస్ఐ మహేష్, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జాన్సీ,ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ సి.ఐ ఓ.వెంకటేష్ గంభీరావు పేట ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరింగ్ ఎస్.ఐలు రవీందర్ నాయుడు,శ్రవణ్ యాదవ్ ,కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, సి ఎం ఎస్ కానిస్టేబుల్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను , లీగల్ సపోర్ట్ పర్సన్ లహరిక లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందిచారు.



# ఇందిరమ్మ ఇళ్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

★సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్




ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి : ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ప్రతి ఇందిరమ్మ ఇంటికి ఒక లక్షా అరవై ఐదు వేల రూపాయలు పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక వరంగల్ క్రాస్ రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో వరగాని మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ఖమ్మం రూరల్ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని మండి పడ్డారు. ఇండ్లు ఇస్తాము, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రజా దర్బారు పేరుతో నిరుపేద ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుని ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలుచేయలేదని అన్నారు. మహిళలకు ప్రతి నెలా 2500 రూపాయలు ఇస్తామని,ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీలు ఎటు పోయాయి అని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిరుపేదలకు అందించి బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,మండల కమిటీ సభ్యులు చావా నాగేశ్వరరావు, పొన్నం వెంకట రమణ,కారుమంచి గురవయ్య, కొండం కరుణాకర్, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంఘం సహకారంతో ప్రపంచ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి పి. దేవి మానస మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ఉన్న చట్టాలు, సంక్షేమ పథకాలు, నాల్సా (ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ ) పథకాల గురించి వివరించారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం, న్యాయం అందుబాటులో ఉండటం, భరణం, వేధింపులు లేని జీవితం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.వయోవృద్ధుల సంరక్షణ చట్టం,ఉచిత న్యాయ సహాయం, హెల్ప్ లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల,ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వయోవృద్ధుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



కారేపల్లి,ఆగస్టు 21, ప్రజా జ్యోతి: శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా పలు దేవాలయాలు,నివాసాల్లో మహిళలు అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసుకుని అమ్మవారికి ఇష్టమైన పూలు, పండ్లు, పిండి వంటకాలు పెట్టి వరలక్ష్మీ వ్రతాలను సాంప్రదాయ రీతిలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి మండలంలో గల ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ పూజారులు భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించి కుంకుమార్చనలు చేశారు. అదేవిధంగా అమ్మవారికి ఒడి బియ్యం పోయడంతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# భూసేకరణ ప్రక్రియలో రైతులతో సమన్వయం చేసుకోవాలి

★ వారం రోజుల్లోగా భూ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలి – జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 21 ,(ప్రజాజ్యోతి) సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం, కారుకొండ రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, భూముల వివరాలు, సర్వే పురోగతి, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి సంబంధించిన అలైన్‌మెంట్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకొని పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. వారం రోజుల్లోగా మొత్తం భూ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. సర్వే పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమయంలో భూముల హద్దులు, విస్తీర్ణం, ఇతర సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. భూ సర్వేకు సంబంధించి రైతులకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా



హేమచంద్రపురం, కారుకొండ గ్రామాల పరిధిలో సుమారు 191.25 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉండగా, సుమారు 7.50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భూ సర్వే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్‌కు, ఇప్పటివరకు సుమారు 6 ఎకరాల మేర భూ సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించిన సర్వేను వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ప్రతిపాదిత అలైన్‌మెంట్‌ను పరిశీలించిన కలెక్టర్, సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సర్వే పనులను ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే బృందాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. భూ సర్వే ప్రక్రియకు సహకరించాలని, అధికారులు నిర్వహించే సర్వే సమయంలో అవసరమైన సమాచారం అందించాలని రైతులను కోరారు. ప్రాజెక్టు పనుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భూసేకరణ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా అధికారులకు సహకరించాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు సంబంధించిన పనుల్లో భూసేకరణ, భూ సర్వే కీలకమైన అంశాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం ఎన్నిక




సత్తుపల్లి ఆగస్టు 21(ప్రజా జ్యోతి) సత్తుపల్లిలోని చేయూత మోటారు ఆటో మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా ఎస్.కె. నజ్మోద్దీన్, సుభాని ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా టి. సురేష్, క్రాంతి కుమార్, గణేష్, రహంతుల్లా, మహ్మద్ రఫీలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శంకరాచారితో పాటు ఎస్.కె. ఉస్మాన్, షరీఫ్, సుభాని, వీరభద్రరావు, జె. అబీయుల్లాలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ చేయూత మోటారు ఆటో మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటో మెకానిక్ వర్కర్ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. వర్కర్లు తమ వృత్తిని సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ సభ్యుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఆటోనగర్ ఏర్పాటుకు సత్తుపల్లి పట్టణంలో ఆటో మెకానిక్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ నూతన కార్యవర్గం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేశారు.ఆటో మెకానిక్ వర్కర్ల సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. అనంతరం కలెక్టర్ తహసీల్దార్‌తో కలిసి ఆటోనగర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి, త్వరలో సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.తమ సమస్యపై సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దివాకర, ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, రెవెన్యూ అధికారులకు చేయూత మోటారు ఆటో మెకానిక్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధితో పాటు మెకానిక్ వర్కర్ల సంక్షేమానికి ఐక్యంగా పనిచేస్తామని అధ్యక్షుడు ఏడుకొండలు తెలిపారు.

# చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్..

★ రూ.2.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం: వైరా సిఐ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు ఇంటి చోరీ కేసులను తల్లాడ పోలీసులు ఛేదించారని, ఈ కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వైరా సిఐ వెంకటప్రసాద్ తెలిపారు.రెండు ఇంటి చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్న జంగాల స్వరూప్ కుమార్ శాంతి స్వరూప్ వినయ్ కుమార్,వయస్సు 41 సం,,ను శుక్రవారం ఉదయం తల్లాడ బస్ స్టాండ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు.ఏప్రిల్ 11న గంగదేవిపాడు గ్రామానికి చెందిన సిలివేరు నరసింహారావు వ్యక్తిగత పనిమీద బయటకు వెళ్లగా, ఆయన భార్య కూలి పనికి వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారావు ఇంటి వాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని ఇనుప బీరువాను కూడా పగులగొట్టి, అందులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విదారించగా, గంగదేవిపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇనుప బీరువాను పగులగొట్టి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు వెల్లడించాడు.అదేవిధంగా తల్లాడ ఎస్సై ఎన్.వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన నిందితుడి విచారణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు తల్లాడలో తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి, ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు బంగారు ఉంగరాలను చోరీ చేసినట్లు వెల్లడించాడని తెలిపారు. అనంతరం ఆ బంగారు ఉంగరాలను గన్నవరం ప్రాంతంలోని ా.=. బంగారం దుకాణంలో విక్రయించినట్లు విచారణలో తెలిపారన్నారు.

**నిందితుడి నేర చరిత్ర**

దర్యాప్తులో నిందితుడికి గతంలో కూడా పలు చోరీ, ఇంటి దొంగతనం కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అతనిపై నమోదైన పాత కేసుల వివరాలను సంబంధిత పోలీస్ రికార్డుల ద్వార పరిశీలించినట్లు,నిందితుడి ప్రమేయం ఉన్న ఇతర ఆస్తి నేరాలను కూడా గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను పంచుల సాక్షుల సమక్షంలో చట్టపరమైన విధానంలో స్వాదీనం చేసుకుని,నిందితుడిని అరెస్ట్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గౌరవ న్యాయస్థానం ఎదుట రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

**తల్లాడ పోలీసుల విజ్ఞప్తి**

ప్రజలు ఇళ్లను ఖాళీగా ఉంచి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా తగిన భాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో సొరుగువారికి సమాచారం ఇవ్వడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో మండల, పట్టణ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం

★ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మండల, పట్టణ అధ్యక్షులతో మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించటానికి టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మండల, పట్టణ అధ్యక్షులను వారి వారి మండల,పట్టణాలలోని అన్ని బూత్ లకు సూపర్ వైజర్ నియమించారని తక్షణమే అధ్యక్షులు అందరు ఈ బాధ్యతలను స్వీకరించి, అన్ని పోలింగ్ బూత్ ల పర్యవేక్షణ విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండల, పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా ఈ నెల ది 25-08-2026 వరకు మండల,పట్టణ కమిటీల నియామకం పూర్తి చేయాలని ఈనెల 30-08-2026 వరకు గ్రామ,వార్డు కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర (బి జె పి) హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీని జాతి వ్యతిరేకి విమర్శించడం అహంభావానికి, నిస్సా హాయతకు నిదర్శనం అని నాడు స్వాతంత్ర్య సముపార్జనకు నడుం బిగించి ముఖ్య పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీని,నాయకులను విమర్శించడం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు, దేశ ప్రజలు బీజేపీ కి వ్యతిరేకంగా రానున్న రోజులలో గుణపాఠం చెబుతారని బీజేపీ నాయకుల తీరు జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు, అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికోరకు రాష్ట్రానికి పెద్దుబడుల నిమిత్తం అనేక ఒప్పందాలు చేసుకొనేందుకు అమెరికా పర్యటన వెళ్తున్న సందర్భంలో రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను బీజేపీ ప్రభుత్వం నిస్సిగ్గుగా రద్దు చేయించిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,మొక్కా శేఖర్ గౌడ్,డాక్టర్ కాపా మురళి కృష్ణ,బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు ,ఇంచార్జి లు పాల్గొన్నారు.


# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

★ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ★ పరిహారం, పునరావాస ప్రక్రియలను సత్వరం పూర్తి చేయాలి

★ పెండింగ్ భూసేకరణకు రూ.2,800 కోట్ల విడుదలకు చర్యలు




కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 21,(ప్రజా జ్యోతి) జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు,



పునరావాసం తదితర అంశాలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్ నుండి ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు . కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. రైతులకు చెల్లించాల్సిన పరిహారం, పునరావాసానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పనులు సజావుగా కొనసాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, భూసేకరణ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**సవాళ్లను అవకాశంగా మార్చుకోవాలి**

**అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం..**

**పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా చూడాలి**

**భూగర్భ జలాలను అంచనా వేసి జాగ్రత్తగా వినియోగించాలి**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల కష్టాలను తీర్చాలి**

**వర్క్‌షాపులో అధికారులకు పలువురు మంత్రుల సూచన**

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్నిఅన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లో ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్,



గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశుసంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు. ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు. ల్గ÷తులను ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చినా రైతుకు నష్టం రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, వక్క, మిరియాలు వంటి అంతర పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు. ్గ÷లంగాణను దేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉద్యాన రంగాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణను పొరుగు రాష్ట్రాలకు దీటుగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ల్గ÷తుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుగానే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం తదితర అంశాలపై నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు రైతాంగ సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశువులు, అటవీ జంతువులకు కూడా నీటి లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో కరువు పరిస్థితుల్లో గ్రామాల వెలుపల పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లుగానే, అవసరమైతే అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు కూడా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ అన్ని జీవులు సమానంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగాణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉండాలి‘ అనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి పనిచేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ‘ప్రతి గ్రామానికి నీటి బ్జడెట్ ? ప్రతి రైతుకు నీటి భద్రత ? ప్రతి ఎకరానికి వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం‘ అనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

## హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట

న్యూఢిల్లీ,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్దా జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది.

# పెండింగ్ భూసేకరణను వేగ వంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగ ష్టు) 21,( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సజావుగా, నిర్దేశిత గడువులోగా కొ నసాగేందుకు ప్రాజెక్టుల పరి ధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ, పునరావాస పను లను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారు దల ప్రాజెక్టుల పరిధిలో పెం డింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష ని ర్వహించారు. కలెక్టరేట్ నుం చి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భం గా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపా రుదల ప్రాజెక్టుల పనులు స కాలంలో పూర్తయ్యేందుకు భూసేకరణ ప్రక్రియ కీలకమ ని తెలిపారు. పెండింగ్ భూ సేకరణకు సంబంధించి అవ సరమైన నిధుల కొరత లే కుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, భూసేకరణ కో సం రూ.2,800 కోట్లను వి డుదల చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆమో దం తెలిపారని పేర్కొన్నారు.

ప్రాజెక్టుల ద్వారా కొత్త ఆయ కట్టు సృష్టించడమే లక్ష్యం గా భూసేకరణ, పునరావాస ప్రక్రియలను సమాంతరంగా వేగవంతం చేయాలని మం త్రి



సూచించారు. భూ సేకర ణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత అధికారులు, జి ల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సా రించి పెండింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల ని ఆదేశించారు.భూసేకరణ, పునరావాస పనుల కారణం గా ప్రాజెక్టుల నిర్మాణ పను లకు ఎలాంటి ఆటంకం కల గకుండా ముందస్తు ప్రణాళి కతో చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. భూసే కరణకు సంబంధించిన స మస్యలను క్షేత్రస్థాయిలో ప రిష్కరించడంతో పాటు, అ వసరమైన చోట నిర్వాసితులకు పునరావాస చర్యలను సకాలంలో పూర్తి చేయాల



ని ఆదేశించారు.ప్రాజెక్టుల పనుల పురోగతి, భూసేకర ణ పరిస్థితిని నిరంతరం ప ర్యవేక్షిస్తూ, పెండింగ్ అంశా ల పరిష్కారానికి శాఖల మ ధ్య సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి సూచించారు.ఈ వీ డియో కాన్ఫరెన్స్‌లో అదన పు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, సం బంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకునేనా?

**మొదటిపేజీ తరువాయి..**

జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి



కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం‘ అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు పలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్ఠానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాస అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని వివరించారు.

### క్రమశిక్షణా కమిటీకి చెప్పాల్సింది చెప్ప

**మొదటిపేజీ తరువాయి..**

చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను‘అని కొండా సురేఖ అన్నారు. ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు. మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు?

**మొదటిపేజీ తరువాయి..**

దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెల్లించాలా? మీ ఎంట్టంల్గ÷న్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృథా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని. ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

## హైకోర్టులోనే పరిష్కరించుకోండి


**మొదటిపేజీ తరువాయి..**

పరిష్కరించుకోవాలని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ మోహన్ ఉన్నారు. దీంతో రాయదుర్గం పాన్‌మక్తా భూముల వేలం కొనసాగించేందుకు టీజీఐఐసీకి న్యాయపరమైన అడ్డంకులు తొలగినట్టయ్యాయి. రాయదుర్గం పాన్‌మక్తా ప్రాంతంలోని రెండు సర్వే నంబర్లలో సుమారు 11 ఎకరాల భూముల విక్రయానికి టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక్కో ఎకరాకు రూ.175 కోట్లను కనీస ధరగా నిర్ణయించింది. ఈ వేలాన్ని సవాలు చేస్తూ ప్రణయ్ సింహారావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గతంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందని, రక్షించాల్సిన భూములనే ఇప్పుడు వేలం వేస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. అయితే పిటిషనర్ కోర్టును తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. కంచ గచ్చిబౌలి భూములకు, ప్రస్తుతం వేలం వేయనున్న భూములకు ఎలాంటి సంబంధం లేదని, అవి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. టీజీఐఐసీ నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. అంతే కాదు తదుపరి పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

### ఎకరా రూ.264 కోట్లు!..

**మొదటిపేజీ తరువాయి..**

ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ.10కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. ఖరీదైన భూమి కావడంతో స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని దక్కించుకుంది.




## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. ఇటీవల కాలంగా తెలంగాణ కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటుందన్నారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుంది. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టిపెట్టాలని పరోక్షంగా సూచించారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదు, ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని పేర్కొన్నారు. తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తిపెరుగుతుందన్నారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ ఆఫర్

### రిటర్న్ టిక్కెట్ బుకింగ్‌పై పదిశాతం రాయితీ

హైదరాబాద్,ఆగస్ట్21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ముందస్తు రిజర్వేషన్‌ను ప్రోత్సహించేందుకు ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను అందుబాటు లోకి తెచ్చింది. ప్రయాణికులు తమ రాకపోకల టికెట్లను ఒకేసారి బుక్ చేసుకోవడం ద్వారా తిరుగు ప్రయాణం టికెట్‌పై 10 శాతం తగ్గింపును పొందవచ్చు. దూరప్రాంతాలకు ప్రయాణించే వారికి, అలాగే వారాంతాల్లో కుటుంబంతో కలిసే వెళ్లేవారికి ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు , ప్రయాణికులను ఆకట్టుకునేందుకు సంస్థ ఈ ప్రత్యేక పథకాన్ని డిజైన్ చేసింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రయాణికులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ఉపయోగించి ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకోవలసి ఉంటుంది. వెళ్లేందుకు, తిరిగి రావడానికి ఒకేసారి టికెట్లను రిజర్వ్ చేసినప్పుడు మాత్రమే వర్తించే ఈ ఆఫర్ ద్వారా ప్రయాణికులు తమ ప్రయాణ ఖర్చులపై మంచి ఆదా చేసుకోవచ్చు. ప్రయాణ తేదీలను ముందుగానే ఎ÷-లాన్ చేసుకునే వారికి సీట్ల లభ్యత సమస్య లేకుండా, తక్కువ ధరలోనే టికెట్ దొరికే సౌకర్యం కలగడమే కాకుండా



గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకునే వీలు కలుగుతుంది. టికెట్ల బుకింగ్‌కు సంబంధించిన సందేహాల నివారణకు లేదా సమాచారం కోసం సంస్థ హెల్ప్‌లైన్ నంబర్లు 040-69440000, 040-23450033 లను కూడా అందుబాటులో ఉంచింది. ప్రైవేట్ వాహన ప్రయాణాల కన్నా భద్రత, సౌకర్యం అధికంగా ఉండే ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని సంస్థ కోరుతోంది. రాబోయే పండుగలు, సెలవుల సీజన్‌లో ప్రయాణించే వారు చివరి నిమిషంలో ఇబ్బందులు పడకుండా ఈ ముందస్తు బుకింగ్ 10 శాతం డిస్కౌంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ తీసుకుంటున్న ఈ చర్యకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967